నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 08 ఏప్రిల్ 2024 పేజీలు 16

### పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని
# సద్వినియోగం చేసుకోండి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే నిత్యావసర సేవలు అందించే శాఖలకు చెందిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన తెలిపారు. ప్రజాప్రతినిధ్యం చట్టం 1951 సెక్షన్ 60 ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా కొన్ని కేటగిరి ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించబడిందన్నారు. సర్వీసు ఓటర్లు(వారి భాగస్వామితో సహా) ప్రాక్సీని ఎంచుకున్న వారు కాకుండా స్పెషల్ ఓటర్లుగా ప్రకటించబడిన హోదా కలిగిన వారు, ప్రివెంటివ్ డిటెన్షన్‌లో ఉన్న ఓ ట్లు, ఎన్నికల విధుల్లో ఉన్న మిగతా 2లో

### ఆ ఆరు ప్రణాళికలు
# భరత్‌ను గెలిపిస్తాయా?

- భవిష్యత్తుకు గ్యారెంటీతో పాటు సొంత ప్రణాళికలతో ముందుకు
- ఓటర్ల మనసు గెలుచుకునే ప్రయత్నాలు
- భరత్ ఆరు గ్యారెంటీలు కర్నూలు ఓటర్లను ఆకట్టుకుంటాయా?
- ఒక్క అవకాశం ఇవ్వాలంటున్న ఆయనను ఆశీర్వదిస్తారా?



**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :**
పారిశ్రామికవేత్త టి.జి.భరత్ రెండోమారు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. రెండోసారి కూడా తెదేపా టికెట్‌పై కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆయన ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్నారు. అధికార వైకాపా తన అభ్యర్థిని ఇటీవల ప్రకటించగా, ఏడాదిగా ఆయన ప్రజల్లో ఉంటున్నారు. పార్టీ అధిష్టానం ఏపిలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రకటించిన భవిష్యత్తుకు మిగతా 5లో

### రెండు పార్టీలు...
# ఐదుగురు మహిళలకే టికెట్లు

గౌరు చరిత



**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :**
ఉమ్మడి కర్నూలు జిల్లాలో మహిళా ఓటర్లదే అగ్రస్థానం. విభజిత రెండు జిల్లాల్లోనూ వారిదే మెజారిటీ. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల అంశం చర్చకు వస్తే గొంతు చించుకునే రాజకీయ పార్టీలు ఎన్నికల చదరంగంలో వారిని పక్కన పెట్టేస్తున్నాయి. మాతృమూర్తులకు అగ్రస్థానం ఇస్తోంది తామే అంటూ ఢ ంకా భజాయించుకునే రాజకీయ పార్టీలు ఎన్నికలు వచ్చే సరికి అది మరచిపోతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు, 14 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా రెండు ప్రధాన పార్టీలు కేవలం ఐదుగురు మహిళలకే అవకాశం ఇచ్చాయి. విభజిత కర్నూలు జిల్లాలో తాజా లెక్కల ప్రకారం 17,07,883 మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 8,37,772 మంది, మహిళలు 8,54,291 మంది ఉన్నారు. ఇక, నంద్యాల జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 22,37,729 మంది ఓటర్లుండగా, పురుషులు 8,31,475 మంది కాగా, మహిళా ఓటర్లు 8,67,255 మంది ఉన్నారు. పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లదే అగ్రస్థానం. వారు గెలుపోటములను నిర్ణయించే శక్తిగా ఉన్నారు. అయినా, రెండు ప్రధాన పార్టీలు వారి వైపు చిన్న చూపు చూసాయి. మిగతా 2లో


భూమా అఖిలప్రియ


బుట్టా రేణుక


కంగాటి శ్రీదేవి


బైరెడ్డి శబరి

### అభయమిచ్చు మహాదుర్గ..!
## శ్రీశైలంలో మిన్నంటిన
# ఉగాది ఉత్సవాలు

- మహాదుర్గ అలంకారంలో దర్శనమిచ్చిన భ్రమరాంబ
- కనులపండువగా కైలాసవాహన సేవ
- కన్నడిగులతో పోటెత్తిన శ్రీగిరి వీధులు





**శ్రీశైలం,మేజర్ న్యూస్:**
అష్ట భుజాలతో శంఖం, చక్రం, గద, పద్మం, త్రిశూలం, ఖడ్గం ధరించి మహాదుర్గ అలంకారంలో భ్రమరాంబదేవి భక్తులకు అభయమిచ్చారు. కనులారా దర్శించుకున్న భక్తులు శు భములివ్వు తల్లీ అంటూ ప్రణమిల్లారు. శ్రీశైల క్షేత్రంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండోరోజు ఆదివారం అమ్మవారు మహాదుర్గ అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం చండీశ్వరపూజ, మండపారాధన, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు నిర్వహించారు. 9 గంటలకు స్వామివారి యాగశాలలో రుద్రహోమం, అమ్మవారి యాగశాలలో చండీహోమం నిర్వహించారు. అమ్మవారికి విశేష మిగతా 4లో

### త్రిమూర్తులున్న ఆలయం
# కైరుప్పల

- వీరభద్రుని మహోత్సవం
- నేటి నుంచి జాతర ప్రారంభం
- రేపు పిడకల సమరం, 13న రథోత్సవం

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :**
ఆగస్త్య మహాముని ఆజ్ఞానుసారం త్రీశంఖు మహారాజు ఆలయం నిర్మించి సృష్టికర్తలైన మహేశ్వరుడు, వేణుగోపాలస్వామి, బ్రహ్మేశ్వరులను ప్రతిష్టించారని స్థల పురాణం. రాష్ట్రంలో త్రిమూర్తులున్న ఆలయం ఇక్కడ ఉండడం విశేషం. అనంతరం ప్రౌఢ దేవరాయులు ఆలయం వద్ద రెండు గట్టి కట్టేలు కట్టించి గ్రామాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటి వరకు గ్రామస్తులు నిత్య పూజలు చేయడంతోపాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో కొలువైన వీరభద్రస్వామి భక్తులపాలిట కొంగు బంగారంగా విరాజల్లుతున్నారు. ఈనెల 8వ తేది నుండి 15వ వరకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రధానంగా పిడకల సమరం, వీరభద్రస్వామి, కాళమ్మ దేవతల కళ్యాణం, రథోత్సవం, వసంతోత్సవాలను తిలకించడానికి జిల్లా మిగతా 2లో


కాళికాదేవి


వీరభద్రస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న బెస్త సంఘం నాయకులు

## అన్యాయానికి గురవుతున్న రాయలసీమ బెస్తలు

### – నంద్యాలలో బెస్తల ఆత్మీయ సమ్మేళనం

### – ఏపీ ఫిషర్‌మెన్ జెఏసి రాష్ట్ర కన్వీనర్ సైకం రాజశేఖర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ బెస్తలు అన్యాయానికి గురవుతున్నారని ఏ రాజకీయ పార్టీ పెద్దలు గుర్తించడం లేద ని ఏపీ ఫిషర్‌మెన్ జెఏసి రాష్ట్ర కన్వీనర్ సైకం రాజశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జంబులా పరమేశ్వరీ దేవాలయం కళ్యాణ మండపంలో బెస్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాయలసీమలోని బెస్తలు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెస్త సంఘం నాయకులు మాట్లాడుతూ రాయలసీమ వ్యాప్తంగా 13 లక్షల మంది బెస్తలు ఉన్నారని అన్నారు. రాజకీయ పార్టీలు బెస్తలను గుర్తించకపోవడం దారుణమని అన్నారు. శ్రీశైలం, తిరుమల దేవస్థానాలలో బోర్డు మెంబరు, మేయర్, డిప్యూటి మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించకుండా బెస్తలను అణగదొక్కుతున్నారని అన్నారు. ఈ రాజకీయ పార్టీలకు తమ సత్తా తెలిసే విధంగా స్వతంత్ర నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెస్త వెంకటరమణయ్యను గెలిపించుకుందామని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ సుంకు రవీంద్ర, నంద్యాల జిల్లా బెస్త సేవా సంఘం అధ్యక్షులు పుట్టా శివ, బెస్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీలకు న్యాయం



మాట్లాడుతున్న బీసీ నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** టీడీపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో బీసీ డిక్లేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బీసీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ బీసీలను అన్ని విధాల మోసం చేశారన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ప్రత్యేక రక్షణచట్టం, చట్టబద్ధంగా కులగణన, శాశ్వత కుల ధృవీకరణ వంటి పథకాలతో బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబు సీఎం అయితేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గౌరుచరితారెడ్డి, ఎంపీగా శబరిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా బీసీలందరూ ఏకమై తెలుగుదేశం పార్టీకి మద్ధతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్లబండ గ్రామస్తులు బిజెపిలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పురుషోత్తంరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** కోసిగి మండలం ఆర్లబండ గ్రామానికి చెందిన తటస్థ కార్యకర్తలు హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి, ఆదోని డివిజన్ బిజెపి ఇంచార్జీ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో కల్లుదేవకుంట గ్రామంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్థులకు శాలువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, మీ కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానని, ఈ రాక్షస పాలనను అంతం చేసి రైతు ప్రభుత్వమైన బిజెపి, జనసేన, టీడీపీ కూటమిని అధికారంలోకి తీసుకొద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల బిజెపి నాయకులు రాముడు, హుసేని, తంబయ్య, మారెన్న, నూరు బాష, కురువ రాముడు, ఆర్లబండ గ్రామానికి చెందిన మజ్జిగ వెంకటరెడ్డి, రామలింగ, హంబన్న, హుసేని, మారెమ్మ, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు

### రెండు పార్టీలు..

## ఐదుగురు మహిళలకే టికెట్లు

(మొదటిపేజీ తరువాయి)

విభజిత కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఒక్క మహిళకు కూడా టికెట్ ఇవ్వలేదు. అధికార వైఎస్సార్సీపి ఇద్దరికి అవకాశం ఇచ్చింది. నంద్యాల జిల్లాలో తెదేపా ముగ్గురు మహిళలకు టికెట్లు ఇస్తే అధికార వైకాపా ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదు. రెండు పార్టీలు చెరో ఇద్దరు మహిళలకు టికెట్లు ఇచ్చి చేతులు దులిపేసుకున్నాయి. కర్నూలు జిల్లాలో వైకాపా పత్తికొండ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి మరోమారు అవకాశం ఇచ్చింది. ఇక, ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి బుట్టా రేణుకను బరిలోకి దింపింది. నంద్యాల జిల్లాలో తెదేపా ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుండి మరోమారు భూమా అఖిలప్రియకు అవకాశం ఇస్తే, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం నుండి గౌరు చరితను మరోమారు బరిలో దింపింది. ఇటీవలే భాజపా నుండి పార్టీలో చేరిన బైరెడ్డి శబరికి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం నుండి టికెట్ ఇచ్చింది తెదేపా. ఎన్నికల్లో పోటీ చేసేందుకు మహిళలు ముందుకు వస్తున్నా ఆయా రాజకీయ పార్టీలు మాత్రం గెలుపు గుర్రాల పేరుతో వారికి టికెట్లు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయి. వారిని చట్టసభలకు వెళ్లకుండా అడ్డుపడుతున్నాయి. గెలుపు గుర్రాల పేరుతో కొత్తవారికి పోటీ చేసేందుకు అవకాశం ఇస్తున్నా ఆయా రాజకీయ పార్టీలు అదే మహిళలవైపు మొగ్గు చూపకపోవడం వారిపై ఆయా పార్టీలకు ఎంత ప్రేమ ఉందన్నది స్పష్టమవుతోంది. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామనే వారి మాట గుండెలోతుల్లో నుండి రావడం లేదని, కేవలం గొంతు నుండే వస్తోందన్నది టికె ట్లు ఇచ్చిన తీరు స్పష్టం చేస్తోంది. 33 శాతం రిజర్వేషన్లను కేవలం స్థానిక సంస్థలకే పరిమితం చేస్తున్నారన్నదీ స్పష్టం అవుతోంది. రాజకీయ పార్టీలు చెబుతున్న మేరకు చట్టసభల్లో 33 శాతం మహిళలకు టికెట్లు ఇవ్వాల్సి వస్తే ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక్కో పార్టీ ఐదుగురికి టికెట్ ఇవ్వాల్సి వస్తుంది. కానీ రెండు పార్టీలు కలిపి ఐదుగురికి టికెట్లు ఇచ్చి చేతులు దులిపేసుకున్నాయి మరి.

## త్రిమూర్తులున్న ఆలయం కైరుప్పల

(మొదటిపేజీ తరువాయి)

ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తున్నారు. సోమవారం ఆలయంలో స్వామిని పెళ్ళి కొడుకును చేస్తారు. సాయంత్రం ధ్వజారోహణం, 8న గంగపూజ, అభిషేకాలు, ఆది శేషుని వాహనంపై ఊరేగింపు, 9న ఉగాది, విహార యాత్ర, సాయంత్రం కైరుప్పుల, పుప్పాలదొడ్డి గ్రామాల్లో నుగ్గులాట సంబరాలు, పంచాంగ పఠనం, రాత్రి స్వామివారిని మయూర వాహనంపై ఊరేగింపు, 9న స్వామివారికి ప్రభాత సేవ, అభిషేకాలు, నందికోలు సేవలతో సింహావాహనంపై ఊరేగింపు, పిడకల సమరం నిర్వహిస్తారు. కారుమంచి గ్రామం నుండి గుర్రంపై రెడ్డి వంశస్తులు మేళతాళాలతో వచ్చి స్వామిని దర్శిస్తారు. 12న కళ్యాణోత్సవం, గజ వాహనంపై ఊరేగింపు, స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, నంది వాహనంపై ఊరేగింపు, 13న పూజలు, హోమాలు, బలిదానం, సాయంత్రం రథోత్సవం, 14న స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అశ్వ వాహన సేవ, రాత్రి స్వామి నగలను చోరీ చేసే కార్యక్రమం, 15న పల్లకీసేవా, వసంతోత్సవం, నందికోలు సేవ, మొలకెత్తిన మొలకలు గంగలో విడిచి రావడంతో ఉత్సవాలు ముగిస్తాయి. ఈ ఉత్సవాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆస్పరి సిఐ హనుమంతప్ప తెలిపారు.



ఆలయ గోపురాలను ముస్తాబు చేస్తున్న దృశ్యం

**భక్తులకు నీటి సౌకర్యం :** జాతరకు వచ్చే భక్తులకు నీటి సమస్య రాకుండా నిత్యం రెండు ట్యాంకర్లను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామసర్పంచు తిమ్మక్క తెలిపారు.

**ఆలయ అలంకరణ :** ఉత్సవాల సందర్భంగా భక్తులు గ్రామస్తుల సహకారంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించడం, దేవాలయం చుట్టు చలువ పందిర్లు ఏర్పాటు, దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదానం, జాతర కార్యక్రమంలో భక్తులకు ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వాహక అధికారి రాంప్రసాద్ తెలియజేశారు.

## క్రైస్తవులందరూ టీడీపీకి మద్దతు తెలిపాలి

### – కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** క్రైస్తవులందరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు కోరారు. ఆదివారం నగరంలోని కోల్స్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించని ఆయన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి కర్నూలు ఎంపీ అభ్యర్థి అయిన తనను, కర్నూలు అసెంబ్లీ అయిన అభ్యర్థి టీజీ భరత్‌ను గెలిపించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రజల కష్టాలు తెలుసన్నారు. ప్రజలకు సేవ చేసుకోవడానికి తనకు అవ కాశం ఇవ్వాలన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత క్రైస్తవుల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న బస్తిపాటి నాగరాజు

### పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని

## సద్వినియోగం చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, పీవోలు, ఏపీవోలు, ఓపీఓలు, పోలీసులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది, వీడియో గ్రాఫర్లు, ఈఈఎంటీమ్‌లు, జెడ్‌ఓలు, ఎస్‌ఓలు, బీఎల్‌లో, ఎమ్‌ఓలు, డ్రైవర్లు, క్లీనర్లు, నోటిఫైడ్ ఓటర్లు, అబ్సెంటీ ఓటర్లతో సహా 85ఏళ్లు పైబడిన సీనియర్ అబ్సెంటీ ఓటర్లు, వైకల్యం ఉన్న అంబ్సెటీ ఓటర్లు మార్క్ చేయబడిన వారు, కోవిడ్–19 సోకిన వారు, ముఖ్య ఎన్నికల అధికారిచే నోటిఫై చేయబడిన నిత్యావసర సేవల్లో 33 అత్యవసర సేవలకు సంబంధించిన శాఖలు పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం సర్వీసు ఓటర్లు అయితే ఈటీపీబీఎసూ ద్వారా నేరుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి జారీ చేస్తారన్నారు. దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. స్పెషల్ ఓటర్లు అయితే కనీసం పోలింగ్ తేదీకి 10రోజుల ముందు సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఫార్మ్12ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్ల అయితే సంబంధిత రిటర్నింగ్ అధికారికి కనీసం 7రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిన విభాగాలు:**

మెట్రో, రైల్వే రవాణ సేవలు, పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ చేసిన మీడియా వ్యక్తులు, విద్యుత్, బీఎస్ఎన్ఎల్, పోస్టల్ టెలిగ్రామ్, దూరదర్శన్, ఆలిండియా రేడియో, రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కో–ఆపరేటివ్ సొసైటీలు, ఆరోగ్య శాఖ, ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్‌మెంట్, విమానయానం, రోడ్డు రవాణ సంస్థ, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీసు, అంబులెన్స్ సేవలు, షిప్పింగ్, ఫైర్‌పోర్స్, జైళ్లు, ఎక్సైజ్ శాఖ, వాటర్ అథారిటీ, ట్రెజరీ సర్వీసర్, అటవీశాఖ, సమాచార, ప్రజా సంబంధాల శఖూఖ, పోలీసు, పౌరరక్షణ, హోంగార్డులు, ఆహార పౌరసరఫరాలు, ఎనర్జీ, ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పీడబ్ల్యుడీ, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్, విపత్తు నిర్వహణ.

పోలీసు, పోలింగ్ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఎస్పీ ఆధ్వర్యంలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్‌లను నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసి పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్య ఎన్నికల అధికారికే నోటిఫై చేయబడిన సేవలలో ఉన్న 33 అత్యవసర శాఖలకు సంబంధిత నియోజకవర్గ కేంద్రాలలో పోస్టల్ ఓటింగ్ సెంటర్, ఫెసిలిటేషన్ సెంటర్‌ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసే తేదీ, స్థలం, సమయం వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు ముందుగానే రిటర్నింగ్ అధికారుల ద్వారా ముందుగానే తెలియజేయబడుతుందన్నారు. అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్లను నియమమించుకోవచ్చన్నారు. మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందన్నారు. రహస్య బ్యాలెట్ ఓటింగ్ పద్ధతికి ఏ మాత్రం భంగం కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసిన వారికి పోలింగ్‌కేంద్రంలో ఓటు వేసే సౌకర్యం ఉండదని కలెక్టర్ వివరించారు.

# టిడిపిలోకి వరదలా వలసలు... పచ్చజెండా ఎగరేస్తాం : బుడ్డా

## – నల్లకాల్వలో టిడిపిలో చేరిన 50 కుటుంబాలు


బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న నల్లకాల్వ గ్రామస్తులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంతో పాట రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు స్వచ్చందంగా టిడిపిలోకి వస్తున్నారని, వరదలా సాగుతున్న వలసపర్వాన్ని ఆపడం ఎవ్వరి తరం కాదని, రానున్న ఎన్నికల్లో శ్రీశైలం గడ్డపై పచ్చజెండా ఎగరేస్తామని శ్రీశైలం నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి నరేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, రోశయ్య, వెంకటేశ్వర్లు, శ్రీరామ్ నాయక్‌లతో పాటు 50 కుటుంబాలు టిడిపిలో చేరగా బుడ్డా పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. రైతన్నలు బాగుండాలంటే రాజన్న రావాలని, ఆయనను గెలిపించుకొని తీరుతామంటూ జననీరాజనాల మద్య హారతులు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ వైసిపి పాలనతో విసుగు చెందిన ప్రజలు టిడిపి పాలనను కోరుకుంటున్నారని, వరదలా వలసల పర్వం కొనసాగుతుందని దీన్ని ఆపడం ఎవ్వరి తరం కాదన్నారు. టిడిపికి వస్తున్న వలసలు చూసి వణుకు పుట్టిన వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలకు తెరలేపారని, వాటిని ప్రజలు న మ్మె స్థితిలో లేరని అన్నారు. ఒక్కచాన్స్‌తో ఒరగబెడతామని వచ్చి రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచి రాష్ట్ర, ప్రజల భవిషత్‌ను ప్రశ్నార్థకంగా మార్చిన వైసిపికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. వైసిపికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, టిడిపి చేసిన అభివృద్ధిని బోర్డులు, కలర్లు మార్చి తాము చేశామని చెప్పుకొనే దుస్థితి వైసిపిదని అన్నారు. రాజకీయాన్ని అడ్డం పెట్టుకొని వ్యాపారం చేసే శిల్పాకు ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో శ్రీశైలం గడ్డపై పసుపుజెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నల్లకాల్వ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ కాలనీలో

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్ఎండి ఫిరోజ్


ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్


ఎన్ఎండి ఫిరోజ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 16వ వార్డు ఎస్‌బిఐ కాలనీలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. 16వ వార్డు టీడీపీ నాయకులు వీరేంద్రసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే బిసి డిక్లరేషన్ అమలు చేస్తామని, రైతులకు ఏటా రూ. 20 వేలు ఇస్తామని, నిరుద్యోగ భృతి కింద రూ. 3 వేలు ఇస్తామని తెలిపారు. అదే విధంగా 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల్లోపు మహిళలకు నెలకు రూ. 1500లు, చదువుకునే పిల్లలకు ఏటా రూ. 15 వేలు, అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామని అన్నారు. టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జయసింహారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భవనాశి సుబ్రమణ్యం, విజయ గౌరీ యాదవ్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

**గొల్ల వెంకట నారాయణ కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల పట్టణంలోని 36వ వార్డులో నివాసం ఉంటున్న గొల్ల వెంకట నారాయణ కుటుంబాన్ని ఎన్ఎండి ఫిరోజ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గొల్ల రాజు, గొల్ల గోపాలకృష్ణ, గొల్ల సుదర్శన్, గొల్ల జయకృష్ణ, తదితరులు ఎన్ఎండి ఫిరోజ్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ మారుతీ, శేఖర్‌రెడ్డి, వెంకటేష్‌బాబు పాల్గొన్నారు.

# వీరశైవులకు చేసింది శూన్యం

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** వీరశైవులకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేసింది శూన్యమని వీరశైవ సాధికార రాష్ట్ర కోఆర్డినేటర్ శివరాజ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, వీరశైవ కార్పొరేషన్ ఏర్పడి నాలుగు సంవత్సరాలైనా ఏ ఒక్కరికి రుణం మంజూరు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. వీరశైవులకు ఎమ్మెల్యే మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి పబ్బం గడపడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. వీరశైవులను ఓబిసిలో చేర్చడానికి వినతిపత్రాలను సమర్పించినా, అసెంబ్లీలో ప్రతిపాదించక పోవడం దురదృష్టకరమన్నారు. ఇటీవల కాలంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి జరిగిందే గాని, ప్రభుత్వం తరుపున ఏటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. రానున్న రోజుల్లో వీరశైవ బాంధవులు నిజనిజాలు పరిశీలించి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సాధికార కమిటీ సభ్యులు కన్నె జగదీష్, కౌశిక్, నీలకంఠ, బద్రీ, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

# మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారు

## సత్యనారాయణమ్మ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు



**కల్లూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారని కర్నూలు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని బిర్లాకాంపౌండ్,వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణమ్మ మాట్లాడారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా తనపై నమ్మకం ఉండి అవకాశం కల్పించారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని ఆమె అన్నారు. చంద్రబాబు హయాంలో రుణమాఫీ,రాజకీయంగా మోసం చేశారని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు వ్యవహారంతో అవ్వా తాతలకు ఫించన్ పంపిణీని ఇంటి వద్దకు రాకుండా బాబు అడ్డుపడ్డారని ఆమె విమర్శించారు.



# భారీగా మద్యం పట్టివేత

## వాహనం, సెల్‌ఫోన్ సీజ్ – నలుగురిపై కేసు నమోదు


వివరాలను వెల్లడిస్తున్న సెబ్ ఎస్పీ రవికుమార్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పంచలింగాల చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఈ మేరకు ఆదివారం సెబ్ కార్యాలయంలో కేసు వివరాలను సెబ్ ఎన్‌ఫోర్స్ అధికారి నాగరాజు, ఎస్పీ రవికుమార్ కేసు వివరాలను వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల్లో పంచలింగాల వద్ద సెబ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారన్నారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న ఏపీ04టీయు 6461 అనే నెంబరు గల ఒక అశోక లేలాండ్ వాహనంలో ఉన్న 250బాక్సుల మద్యాన్ని సెబ్ అధికారులు సీజ్ చేశారు. 240బాక్సుల్లో మొత్తం 11,520బాటిళ్లు ఉన్నాయన్నారు. మద్యం విలువ రూ. 14,51,520లు ఉంటుందని తెలిపారు. వాహనంతోపాటు ఒక సెల్‌ఫోన్ సీజ్ చేశామన్నారు. వాహన డ్రైవర్ పటాన్‌సాదక్, సహాయకుడు షేక్ షఫిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. మద్యంను పట్టుకున్న కేసులో ప్రతిభ చూపిన చెక్‌పోస్టు ఎస్ఐ పృద్వీరాజ్, కర్నూలు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ మారుతిప్రసాద్, తాలూకా ఎస్ఐ పీరయ్య, సెబ్ ఇంటెలిజన్స్ హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు,చెక్‌పోస్టు కానిస్టేబుల్ నరసింహులును అభినందించి రివార్డులను అందజేసినట్లు తెలిపారు.



పట్టుకున్న మద్యం

# వడదెబ్బతో కన్నడ భక్తురాలు మృతి


వడదెబ్బతో మృతి చెందిన కన్నడ భక్తురాలు ఇంద్రబాయి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వడదెబ్బ తాకి కన్నడ భక్తురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు అత్యంత భక్తి శ్రద్దలతో కాలినడక వెంకటాపురం గ్రామ నుంచి అటవీ మార్గంలో శ్రీశైలం క్షేత్రాన్ని చేరుకుంటారు. కర్నాటక రాష్ట్రం బీజాపూర్ గ్రామానికి చెందిన భక్తురాలు ఇంద్రబాయి శ్రీశైలానికి కాలినడకను వెళ్లు మండల పరిధిలోని నాగలూటి గూడెం వద్ద చేరుకొగానే వడదెబ్బకు గురై అక్కడికక్కడే కుప్పకూలింది. ఎండ తీవ్రంగా అధికంగా ఉండడంతో ఇంద్రబాయి మృతి చెందగా పలువవురు భక్తులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లీశ్వరి ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరుకావాలన్నారు. ఈ సమావేశానికి సర్పంచులు తప్పక హాజరుకావాలని కోరారు.

# హమాలీ యూనియన్ మద్దతు కోరిన ఫరూక్


హమాలీ యూనియన్ సభ్యులను కలిసిన ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల గాంధీచౌక్‌లో ది నంద్యాల లారీ హమాలీ యూనియన్ సభ్యులను మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కలిసి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ హమాలీ యూనియన్ సభ్యులను కలుసుకోవడం సంతోషంగా ఉందని ఎంతో కష్టపడి రోజువారీ కూలీలు చేసుకుంటూ హమాలీలు ఉంటారన్నారు. ఈ వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు రంగాన్ని నిర్వీర్యం చేసి హమాలీలకు పని కల్పించకుండా చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రవాణా రంగాన్ని అభివృద్ధి చేస్తామని హమాలీలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం నంద్యాల ఎమ్మెల్యేగా ఫరూక్, ఎంపీగా బైరెడ్డి శబరిని గెలిపించుకుని నంద్యాల అభివృద్ధిలో మీ వంతు పాత్ర ఉండాలన్నారు.

సూర్య






### అభయమివ్వు మహాదుర్గ..!

## శ్రీశైలంలో మిన్నంటిన

# ఉగాది ఉత్సవాలు



(మొదటిపేజీ తరువాయి)

కుంకుమార్చన, నవావరణార్చనలు, సాయంత్రం జపానుష్ఠానములు జరిపించారు. అనంతరం ఉభయ దేవాలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో కైలాస వాహనాన్ని అధిష్ఠించిన స్వామిఅమ్మవార్లకు అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాదుర్గ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చారు. మహాదుర్గగా అలంకీకృతులైన భ్రమరాంబాదేవిని, కైలాస వాహనాధీశులైన స్వామిఅమ్మవార్లను ఆలయ ప్రదక్షిణ నిర్వహించి రాజగోపురం మీదుగా క్షేత్రప్రధాన వీధుల్లోకి తోడ్కొని వచ్చారు. అనంతరం గంగాధర మండపం నుంచి నం మండపం వరకు అక్కడి నుంచి బయలు వీరభద్ర







స్వామి ఆలయం వరకు గ్రామోత్సవం కొనసాగింది. ఉత్సవంలో కోలాటం,చెక్కభజన, పగటి వేషాల ప్రదర్శన, బుట్టబొమ్మలు,గొరవయ్యల నృత్యం, తప్పెట్లు, కొమ్మువాయిద్యాలు, జానపదడోలు,నందికోలు నృత్యాలు ఆకట్టుకున్నాయి.కన్నడ భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుని నీరాజనాలు సమర్పించారు.

**నేడు వీరాచార విన్యాసాలు..**

ఉగాది మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు సోవారం సాయంత్రం 5 గంటలకు ప్రభోత్సవం నిర్వహిస్తారు.అలాగే స్వామి ఆ మ్మవార్లకు నందివాహనసేవ, శ్రీభ్రమరాంబా దేవికి మహా సరస్వతి అలంకార సేవ నిర్వహిస్తారు.రాత్రి 10 గంటలకు వీరశైవుల వీరాచార. విన్యాసాలు,అగ్నిగుండ ప్రవేశం చేస్తారు.శివ దీక్షా శిబిరాల వద్ద నిర్వహించే వీరచార విన్యాసాం కార్యక్ర మానికి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేయగా,పోలీసు శాఖ పటిష్ట బందోబస్త్ చేపట్టారు.



**ఇలకైలాసం..భక్తజన సంద్రం**

ఇల కైలాసమైన శ్రీశైల మహాక్షేత్రం భక్తజన సంద్రంగా మారుతోంది. ఎండను సైతం లెక్కచేయకుండా నల్లమల అడవుల్లో పాదయాత్రగా లక్షలాది మంది భక్తులు తరలి వస్తున్నారు.క్షేత్ర వీదులు భక్తులతో పోటెత్తాయి.తప్పెట దరువులతో, రంగులు చల్లుకుంటూ,చిందులు వేస్తూ శ్రీశైలం చేరుకుని 'మల్లన్న.. నీ దర్శనానికి వచ్చాం..అంటూ మనసారా స్మరించుకుంటున్నారు. పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిఅమ్మ వార్ల దర్శనానికి బారులు దీరుతున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ఆలయ పూజా వేళలను మార్పులు చేసి వేకువజాము నుంచే దర్శనానికి అనుమతిస్తున్నారు.ఉచిత,శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు కిటకిటలాడుతున్నాయి.భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించడంలో భాగంగా మల్లన్న అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు.

**కైలాస వాహనంపై శ్రీశైలేశుడు**

శ్రీశైలం,మేజర్ న్యూస్:శ్రీశైల క్షేత్రంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండోరోజు ఆదివారం భ్రమరాంబ సమేత మల్లికార్జునుడు కైలాస వాహనంపై ఊరేగారు.మహాదుర్గ అలంకా రంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉత్సవానికి ముందుగా ఉభయ దేవాలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో స్వామి,అమ్మవార్లను సుగంధ పుష్పాలతో ముస్తాబైన కైలాస వాహనంపై అధిష్ఠింపజేశారు.ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు అర్చనలు,హారతి, పూజలు జరిపారు.మంగళ వాయిద్యాలు,కళాకారుల సంగీత, జాన పద నృత్యాల నడుమ ఆలయం రాజగోపురం నుంచి స్వామి,అమ్మవార్లను వెలుపలకు తోడ్కొనివచ్చి,గంగాధర మండపం వద్ద ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి క్షేత్ర పురవీధుల్లో గ్రామోత్సవం జరిపారు.స్వామి, అమ్మవార్లను భక్తులు కనులారా దర్శించుకుని నీరాజనాలు సమర్పించారు.











## 41వ వార్డులో ఎమ్మెల్యే కాటసాని ఇంటింటి ప్రచారం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ 41 వ వార్డులో పాణ్యం ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకుందాం అని చెబుతూ ప్రచారం లో ముందుకు సాగుతున్నారు. .ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 41 వ వార్డు కార్పొరేటర్ గాజుల శ్వేతా రెడ్డి అర్బన్ లోని పలువురు కార్పొరేటర్లు సంఘాల సుదర్శన్ రెడ్డి, వైజా అరుణ, సాన శ్రీనివాసులు, నారాయణరెడ్డి, ఎరుకలి వెంకటేశ్వర్లు, మైతాప్ నరసింహులు, కల్లూరు సింగిల్ విండో అధ్యక్షుడు శివ



శంకర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, బాలచంద్రారెడ్డి, ఉలెందకొండ రమణారెడ్డి, బియ్యం భాస్కర్ రెడ్డి, మండ్ల గంగులు, ప్రతాపరెడ్డి, చిన్న మాదస్వామి, నల్లబోతుల గోపాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఇక్బాల్ ముస్లింలకు ఏమిచేశాడో చెప్పాలి

**పదవులు లేకున్నా స్వచ్ఛందంగా ప్రజా సేవా చేయొచ్చు**

**ఎస్.మహబూబ్ బాషా, ఎస్.ఎం.బి.ఫౌండేషన్ ఛైర్మెన్**

**కల్లూరు మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో ఐదు ఏళ్లుగా ఎమ్మెల్సీ పదవీ అనుభవించి ఇక్బాల్ ముస్లింలకు ఏమి చేశాడో చెప్పాలని, పదవులు లేకున్నా సేవలు అందించవచ్చని ఎస్.ఎం.బి. ఫౌండేషన్ చైర్మన్ ఎస్.మహబూబ్ బాషా మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ ను సూటిగా ప్రశ్నించారు.ఈ మేరకు ఎస్.ఎం.బి.ఫౌండేషన్ ఫౌండేషన్ కార్యక్రమంలో



ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్.మహబూబ్ బాషా మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్.ఎం.బి.ఫౌండేషన్ ఫౌండేషన్ నాయకులు గౌస్,గులాం ఆఫీసాబ్, సైఫుల్ల, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనలో బీసీలకు పెద్దపీట

## కల్లూరు మండల జయహెూ బిసి ఆత్మీయ సమావేశం



**కల్లూరు మేజర్ న్యూస్:** పాణ్యం నియోజకవర్గం దుపాడు జాతీయ రహదారి సమీపంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో కల్లూరు మండలం జయహెూ బీసి ఆత్మీయ సమావేశం పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితోపాటు గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ టిడిపి పాలనలో బీసీలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు ప్రతి ఒక బీసీ నాయకుడు కార్యకర్త టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శభరి, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆకేపోగు వెంకట స్వామి, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, మాదేష్,నంద్యాల పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, మండల నాయకులు పుసులూర్ ప్రభాకర్ రెడ్డి, ఉలిందకొండ ఇవి రమణ, కల్లూరు అర్బన్ ఉపాధ్యక్షుడు పెద్ద బీచు పల్లి,పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్ చౌదరి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షులు శ్రీ రాములు, కేతురు మధు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి,అర్బన్ నాయకులు కురువ ధనుంజయ, జనసేన నాయకుడు తడకనపల్లే సలాం, తదితరులు పాల్గొన్నారు

### టిడిపిలో చేరి మొదటి ఓటు హక్కు

# వినియోగించుకుంటున్న యువకులు

## నంద్యాల ఎంపీ పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ కృషి



**కల్లూరు మేజర్ న్యూస్:** పాణ్యం నియోజకవర్గం: కల్లూరు మండలం బొల్లవరం గ్రామానికి చెందిన యువకులు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షం లో తెలుగుదేశం పార్టీలో చేరారు, వీరికి గౌరు దంపతులు పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించి తమ మొదటి ఓటు తెలుగుదేశం పార్టీ కి వేస్తామని అనడం చాలా సంతోషం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి అన్నారు. యువత కోసం చంద్రబాబు గతం లో ఉపాధి అవకాశాలు కల్పించిన నాయకుడు అని తెలిపారు పార్టీ లో చేరిన యువకులు జయకుమార్, వినోద్, విజయ్, హ్రితిక్, శేఖర్, చందు, లికిత్, శివ, మధు చేరారు అలాగే రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ వారు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి మీ విజయానికి కృషి చేస్తాం అని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, మండల నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి, గ్రామ నాయకులు మస్తాన్ నాయుడు,రాజేంద్ర ప్రసాద్ నాయుడు,విజయ్,మధు,భోహేశ్వరా రెడ్డి,రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ ప్రెసిడెంట్ యు సుధాకర్, సెక్రటరీ మల్లికార్జున రమేష్ గౌడ్,నరేష్, మల్లీకర్జున, చెన్న కేశవులు, యునుస్, రసూల్,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుతో పేద ప్రజలకు రారాజు జగనన్న

## నేమకల్లులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విరుపాక్షి పలువురు వైసీపీలోకి చేరిక



చిప్పగిరి లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఇంచార్జ్ విరుపాక్షి,

**ఆలూరు,మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల అమలుతో పేద ప్రజలకు రారాజుగా జగనన్న నిలిచారని ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు.ఆదివారం చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామంలో వారు మండల కన్వీనర్ మారయ్యతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ అవ్వ,తాత లకు పెన్షన్ ఒకటో తేదీ అందకుండా చంద్రబాబు అడ్డుకున్నారని అన్నారు.ఎన్నికల అనంతరం ప్రతి నెల 4వేలు పెన్షన్ అందిస్తామని అలాగే జగనన్న గృహాలు మంజూరు చేశామని ప్రతి ఇల్లు లేని పేదవాడికి ఇల్లు అందించారని అన్నారు.చెప్పిన పథకాలు కాక చెప్పని 130 పథకాలను రాష్ట్రంలో అమలు చేశామని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో వైసీపీలోకి భారీగా వలసలు వస్తున్నాయని జిల్లాలో ఆలూరు సీటు గెలిచి వైఎస్ జగనన్న కు గిఫ్ట్ గా అందిస్తామని అన్నారు.కర్నూల్ ఎంపీగా బి.వై.రామయ్య, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థిగా విరుపాక్షి గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఇప్పటికే ప్రతి మండలం,ప్రతి గ్రామంలో ఇంటింట పర్యటన చేశామని అన్నారు.



పార్టీలోకి చేరిన కార్యకర్తలతో విరుపాక్షి



పార్టీలోకి చేరిన కార్యకర్తలతో విరుపాక్షి

నియోజకవర్గంలో తాగునీరు,రోడ్లు వసతులు కల్పిస్తామని గత పాలకులు ప్రజల సంక్షేమం మరచి అవినీతి కి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ్డారని అన్నారు.అందుకే ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నామని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సొసైటీ చైర్మన్ మల్లికార్జున,మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి,మండల కో కన్వీనర్ సతీష్ రెడ్డి,సర్పంచ్ ప్రేమకుమార్ ,ఎంపిటిసి భీమలింగ, లోకనాథ్, నాగరాజు లు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైసీపీ లోకి చేరిన పందిపాడు యువకులు

**కల్లూరు మేజర్ న్యూస్:** పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ పందిపాడు గ్రామంలోని దాదాపు 50 తెలుగుదేశం పార్టీ కుటుంబాలు పాణ్యం ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పాణ్యం యువనేత కాటసాని శివ నరసింహ రెడ్డి సమక్షంలో కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి,వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు భీమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కాటసాని ఒక్కొక్కరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం అని అన్నారు. నాగభూషణం, వెంకటేశ్వర్లు, రాజు, పర్ల వెంకటేశ్వర్లు, బోయ కృష్ణ, శంకర్, చిన్న రాజు ,పెద్ద రాజు,సురేష్ , దనుంజయ, సూరి తదితర 50



కుటుంబాలు పార్టీ లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి,బిఆర్ రెడ్డి కాలనీ రవి, రామకృష్ణ, అయ్యప్ప, మల్లీ కర్జున, శివుడు,పవన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఆరు ప్రణాళికలు

# భరత్‌ను గెలిపిస్తాయా?

(మొదటిపేజీ తరువాయి)

గ్యారెంటీతో పాటు సొంత ప్రణాళికలను టి.జి.భరత్ ప్రజల ముందుంచారు. పార్టీ ఆరు గ్యారెంటీలకు తోడు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి ఆరు ప్రణాళికలను ఆయన ప్రకటించారు. ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్న తాను ఎమ్మెల్యే అయితే తనకున్న ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళుతున్నారు. 2019 ఎన్నికల్లోనూ తనదైన అభివృద్ధి విజన్‌ను టి.జి.భరత్ కర్నూలు ప్రజల ముందుంచారు. ఆ ఎన్నికల్లో అధికార వైకాపా ఫ్యాన్ గాలి భరత్‌కు విజయాన్ని అందించలేదు. ఫ్యాన్ గాలి ఉధృతంగా వీచిన సమయంలోనూ వైకాపా అభ్యర్థి హఫీజ్‌ఖాన్ బొటాబొటీ మెజారిటీతోనే బయట పడ్డారు. మరి ఈ ఎన్నికల్లో టి.జి.భరత్ మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఓటర్లను ఆకట్టుకునే గెలుపు గుర్రంగా నిలిచేందుకు ఆయన ఇస్తున్న హామీలు ప్రజలను ఆకట్టుకుంటున్నట్లే కనిపిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ అతి పెద్ద నగరాల్లో కర్నూలు నగర ం మూడవ అతి పెద్ద నగరంగా గుర్తింపు పొందింది. ఆరు లక్షలకు పైగా జనాభా ఉన్న కర్నూలు నగరపాలక సంస్థలో భాగంగా ఉన్నా కల్లూరు పాణ్యం నియోజకవర్గంలో ఉండగా, కర్నూలు నగర పరిధిలో 2,72,086 మంది ఓటర్లున్నారు. ఇందులో 1,31,560 మంది పురుషులుండగా, 1,40,495 మంది మహిళా ఓటర్లున్నారు. ఇక్కడి నుండి రాష్ట్ర విభజన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లోనూ వైకాపా అభ్యర్థులే గెలుస్తూ వస్తున్నారు. ఈమారు తన గెలుపుతో కొత్త చరిత్రను రాయాలని భరత్ విస్తృతంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో అతి పెద్ద నగరాల్లో మూడవదైన కర్నూలు నగరం ఇప్పటికీ మంచినీటి సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. ప్రస్తుతం కర్నూలు నగరానికి తాగునీటిని అందించే సుంకేసుల రిజర్వాయర్ ఖాళీ అవడంతో 70కిలోమీటర్ల దూరంలోని గాజులదిన్నె ప్రాజెక్టు నుండి తాగునీటిని మళ్ళించుకుంటున్నారు. నగరంలో రోజు విడిచి రోజు నీరు సరఫరా అవుతోంది. మే నెల నాటికి పరిస్థితి మరింత కటకట అనేట్లుగానే కనిపిస్తోంది. కర్నూలుకు తాగునీటిని అందించేందుకు ఒకే ఒక సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ ఉంది. వివిధ ప్రాజెక్టులకు రూపకల్పన జరిగినా ఈ పదేళ్లలో ఒక్కదాన్ని కూడా తెరమీదకు తీసుకురాలేకపోయారు ఎన్నికైన ఎమ్మెల్యేలు. టి.జి.భరత్ దీనిపైనే దృష్టి సారించారు.

### స్మార్ట్ సిటీ... తాగునీటి సమస్యకే మొదటి ప్రాధాన్యం

కర్నూలును స్మార్ట్ సిటీగా మారుస్తానని, పరిశుభ్రమైన త్రాగునీరు ప్రతి ఇంటికి అందిస్తామన్నది ఆయన తన గ్యారెంటీలలో మొదటిగా పేర్కొన్నారు. పారిశుధ్య పనులను మెరుగుపరచడం, ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఉండేలా స్వచ్ఛ కర్నూలు – సురక్షిత కర్నూలు అనే నినాదాన్ని తెరమీదకు తెచ్చారు. కర్నూలు చుట్టూ ఉన్న తుంగభద్ర నది పరివాహక ప్రాంతాన్ని నెక్లెస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని ఆయన చెబుతున్నారు. కర్నూలు నగరాన్ని టూరిస్ట్ హమ్‌గా మార్చడం, కర్నూలు నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఫ్లై ఓవర్లు, కొత్త సర్కిళ్ల ఏర్పాటు లాంటి అంశాలు స్మార్ట్ సిటీ హామీలో కనిపిస్తున్నాయి.

### కొత్త పరిశ్రమలు... యువతకు ఉద్యోగాల కల్పన

ఈ ఎన్నికల్లో టి.జి.భరత్ స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే అంశానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే ఒక దఫా ఇంటింటి ప్రచారాన్ని పూర్తి చేసిన ఆయన ప్రతి చోటా నిరుద్యోగ సమస్య ప్రస్తావన రావడంతో కొత్తగా పరిశ్రమలు తీసుకురావడం, స్థానిక నిరుద్యోగులకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించాలన్న నిర్ణయానికి వచ్చారు. దీంతో తన సొంత అజెండాలో ఈ అంశానికి రెండవ ప్రాధాన్యత ఇచ్చారు. ఇండస్ట్రియల్ పార్క్ కేంద్రంగా పారిశ్రామిక రంగాన్ని పరుగులు తీయిస్తానని, ఇప్పటికే పారిశ్రామికవేత్త అయిన తనకు ఇదేమీ పెద్ద కాదని టి.జి.భరత్ చెబుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్ స్థాపించి కొత్త టెక్నాలజీపై శిక్షణ ఇప్పించబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి 3 నెలల నుండి ఆరు నెలలకు ఒకసారి మెగా జాబ్‌మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇస్తున్నారు.

### మహిళ లకు భద్రత : ఆర్థిక భరోసా

కర్నూలు నగరంలోని ప్రతి మహిళకు భద్రత కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన తన గ్యారెంటీ ప్రణాళికలో పేర్కొంటున్నారు. అదే విధంగా వారి ఆదాయం పెంచడం కూడా తన లక్ష్యమని ఆయన చెబుతున్నారు. మహిళా రక్షణ కోసం నగరంలోని మారుమూల కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని ఆయన తన ప్రచారంలో నొక్కి చెబుతున్నారు. కర్నూలు నగరంలో మహిళలకు ఎలాంటి ఆపదా రాకుండా సొంత అన్నలా వ్యవహరిస్తానని ఆయన చెబుతున్నారు.

### అందరికీ ఆరోగ్యం

కర్నూలు నగరంలో అందరికీ ఆరోగ్యం అనే అంశానికి ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు ఆయన తన ప్రచారంలో పదే పదే చెబుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వాసుపత్రిని మల్టీ స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానని ఆయన గట్టిగా చెబుతున్నారు. యునానీ ఆసుపత్రిని కూడా ఆధునికీరిస్తామని ఆయన పేర్కొంటున్నారు. గర్భిణీలు, ప్రసూతి పిల్లల విభాగాలను ఆధునికీకరించి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టిస్తామని ఆయన తను అజెండాలో పేర్కొన్నారు.

### హైకోర్టు బెంచ్ తెస్తాం

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయిస్తామన్నది కూడా ఆయన ప్రణాళిక లో చూపించారు. మన కర్నూలు – మన హైకోర్ట్ బెంచ్ – నా బాధ్యత అంటూ ప్రచారంలో చెప్పుకొస్తున్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమ్యసలన్నింటిని తన ప్రణాళికలో ప్రస్తావించి అన్నింటిని పరిష్కరిస్తానని టి.జిభరత్ ఇస్తున్న హామీలను కర్నూలు నగర ఓటర్లు పరిగణనలోకి తీసుకుంటారా? కర్నూలు అభివృద్ధి నా బాధ్యత వాటిని నెరవేర్చేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ఆయన చేస్తున్న విజ్ఞప్తికి ప్రజలు స్పందిస్తారా? చూడాలి.

సూర్య

సోమవారం | 08 ఏప్రిల్ 2024

# దంతసంరక్షణ పై శ్రద్ధ వహించాలి

**నందిరైతు సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నందిరైతు సమాఖ్య ఆధ్వర్యంలో భారతీ సీడ్స్ కార్యాలయంలో దంతవైద్య శిబిరం నిర్వహించారు. సమాఖ్య సలహాదారు, విశ్రాంత శాస్త్రవేత్త డా.కె. రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ప్రముఖ దంతవైద్యులు డా.కురుమేటి కిశోర్ కుమార్ పాల్గొని నోటి శుభ్రత గురించి సూచనలు చేశారు. అనంతరం వైద్యశిబిరం నిర్వహించి మందులు, ఫేస్ట్,బ్రష్‌లుఅందజేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్నడా.దీవిహయగ్రీవాచార్యులు మాట్లాడుతూ దంతక్షయానికి గురికాకుండా కాపాడుకుంటే ముఖకాంతి పెరుగుతుందన్నారు. శిబిరంలో పాల్గొన్న రైతులకు డా.రవీంద్రనాథ్ భోజనవసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి ఆరునెలలకొకమారు దంతవైద్యునిచే పరీక్షలు చేయించుకొని దంతాలపట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజరావు, కొండా మోహన్ రెడ్డి, మురళీ కృష్ణారావు, ఓబులపతి, చంద్రశేఖరరెడ్డి, జయరామిరెడ్డి, శివశంకరరావు, కర్రా సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉస్సేన్ రెడ్డి,రఫీ, రత్నమయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఏసి దగ్ధం



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణం లోని పాత రెవెన్యూ కార్యాలయం వద్ద గల గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఏసి దగ్ధం అయిన సంఘటన ఆదివారం చోటు చేసు కుంది.స్థానికంగా నివాసం ఉంటున్న ఆరోగ్య కార్యకర్త మంజుల గృహంలోఒక్కసారిగావిద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఏసి దగ్ధం అయ్యింది. సమాచారం అందుకున్న ఆళ్ళగడ్డ అగ్ని మాపక దళం సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.ఈ ప్రమాదంలో సుమారు రూ 50 వేల రూపాయల దాకా నష్టం వాటిల్లిందని బాధితురాలు తెలియజేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న పెండేకంటి కిరణ్

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** ముస్లీంల పవిత్ర మాసం రంజాన్‌ను పురస్కరించుకొని నియోజకవర్గంలోని సంజామల మండలంలో ముస్లీం సోదరులకు ఆదివారం రాత్రి కోవెల కుంట్ల మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ పెండే కంటి కిరన్ కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెండేకంటి కిరన్ మాట్లాడుతూ ముస్లీం సోదరుల సంక్షేమానికి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే పెండేకంటి వెంకటసుబ్బయ్య వారసత్వంగా పెండే కంటి కిరన్‌పై ముస్లీంలు అభిమానం చూపిస్తున్నారు. కొన్ని సంవత్సరాలు రంజాన్ నెలలో ముసీ్లం సోదరులకు ఇఫ్తార్ విందును పెండేకంటి వంశీయు లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఖాజా హుసేన్, లాయర్ అలీ హుసేన్, అధిక సంఖ్యలో ముస్లీం మైనార్టీలు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీదేవి అమ్మవారికి వెండి హారతి పళ్లెం విరాళం


వెండి పళ్లాన్ని అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి 491గ్రాముల వెండి హారతి పళ్లాన్ని కర్నాటక రాష్ట్రం బెంగులూరు సిటి వాస్తవ్యులు డి. రఘురామ్ వారి సతీమణి లక్ష్మి సుజాతలు ఆలయ ఈ.వొ కామేశ్వరమ్మకు వెండి పళ్లాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈ.వొ మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆలయ అభివృద్ధిలో భక్తుల సహకారం మరువలేనిదని తెలిపారు.

# వైసీపీ విజయాన్ని ఏ పార్టీ అడ్డుకోలేదు

**– వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జనార్ధన్**

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**

రానున్న శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయాన్ని ఏ పార్టీ అడ్డుకోలేదని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి, మాజీ సర్పంచ్ జనార్ధన్ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేసిన అభివృద్ధే మరోసారి ఎమ్మెల్యేగా శ్రీదేవమ్మ విజయం సాధించేందుకు దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు ఏకమై పోటీ చేసినా వైకాపా విజయాన్ని అడ్డుకోలేరన్నారు. రాష్ట్రంలో 70శాతం పేద ప్రజల అభివృద్ధి కోసం వైకాపా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. విద్య, వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి పేద విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మరోసారి వైకాపా పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# జన సైనికులతో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఇరిగెల రాంపుల్లారెడ్డి నివాసంలో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జనసేననాయకులతో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు ప్రజా అభ్యర్థిగా తన కుమార్తె బైరెడ్డి శబరి పోటీ చేస్తోందని ఆమెను అధికమెజార్టీతో గెలిపించాలనిఆయన జన సైనికులను కోరారు.ఈ సమావేశంలోతాలూకా జనసేన నాయకులు ఇరిగల రాంపుల్లారెడ్డి, ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి, చాగలమర్రి జిన్ను ప్రసాద్ రెడ్డి, మాబుఉసెన్ తదితరులు పాల్గొన్నారు. జన సైనికులు బా యకాటి గుర్రప్ప, సజ్జల నాగేంద్ర, రంగస్వామి తదితరులు ఉన్నారు.


ఇరిగెల బ్రదర్స్‌తో కలిసి జన సైనికులతో సమావేశమైన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

# మల్లన్నకు ప్రథమ భక్తురాలు ‘హేమారెడ్డి మల్లమ్మ’

**మల్లన్న వరంతో..మల్లమ్మ కంటిలో ఆనంద భాష్పాలు**

**365 రోజులు నిరంతరం నీటి ఊట..ఆ జలమే భక్తులకు తీర్థం**

**మల్లమ్మ కన్నీరు ఆలయానికి పోటెత్తిన కన్నడ భక్తులు**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల శ్రీమల్లికార్జున స్వామికి ప్రథమ భక్తురాలు హేమారెడ్డి మల్లమ్మ, కర్ణాటక ప్రాంతానికి చెందిన కొండవీటి రాజవంశస్తురాలైన మల్లమ్మకు చిన్ననాటి నుంచే మల్లన్నపై భక్తి ఎక్కువ.అమె భక్తిని మెచ్చిన స్వామి వరం ఇవ్వడంతో సంతోషంలో మల్లమ్మ కంటి నుంచి ఆనందభాష్పాలు రాలాయి.ఈ ఆనంద భాష్పాలు 365 రోజులు నిరంతరం నీటి ఊట వలె ప్రవహిస్తున్నాయి.ఈ నీటినే మల్లమ్మ కన్నీరు అంటారు.వీటినే క్షేత్రాన్ని సందర్శించిన భక్తులకు తీర్థ ప్రసాదంగా అందిస్తున్నారు.

**మల్లమ్మ చిన్నతనం నుంచే స్వామి భక్తురాలు :**

శ్రీశైల మహాక్షేత్రంలో హేమారెడ్డి మల్లమ్మ కన్నీరు ఆలయం ఒకటి. ప్రధాన దేవాలయం వెనుకభాగంలో ఈ ఆలయం ఉంది.కర్ణాటక రెడ్డి సంఘం వారు ఈ ఆలయాన్ని నిర్మించారు.కర్ణాటక ప్రాంతానికి చెందిన కొండవీ టి రాజవంశస్తులైన హేమారెడ్డి మల్లమ్మ చిన్నతనం నుంచే మల్లికార్జునస్వామి భక్తురాలు,ఆమె మల్లన్నపై భక్తితో శ్రీశైలం వచ్చి స్వామి కోసం తపస్సు చేస్తుంది.అమె భక్తిని పరీ క్షించేందుకు మల్లికార్జున స్వామి అమెకు పలు కష్టాలు కలిగేలా చేస్తాడు.కష్టాలన్నింటినీ ఓర్చు కుంటుంది.ఎన్ని కష్టాలు వచ్చినా మల్లన్నపై భక్తి మాత్రం తగ్గలేదు. దీంతో మల్లికార్జున స్వామి ప్రత్యక్షమై వరం అందిస్తాడు. పరమేశ్వరుడే స్వయంగా తన భక్తికి మెచ్చి ప్రత్యక్షమై వరం అం దించడంతో సంతోషంలో హేమారెడ్డి మల్లమ్మ కంటి నుంచి ఆనందంతో కన్నీళ్లు రాలుతాయి.ఈ ఆనంద భాష్పాలే మల్లమ్మ కన్నీరుగా ప్రసిద్ధి. అందుకనే కర్ణాటక రెడ్డి సంఘం వారు శ్రీశైలం ఆలయం వెనుక హేమారెడ్డి మల్లమ్మకు ఆలయాన్ని నిర్మించి శ్రీశైల దేవస్థానానికి దత్తత ఇచ్చారు. ప్రతి నిత్యం ఈ ఆలయంలో హేమా రెడ్డి మల్లమ్మకు నిత్యపూజాధికాలు జరుగుతున్నాయి.కర్ణాటకకు చెందిన హేమారెడ్డి మల్లమ్మ ఆలయాన్ని ఉగాది ఉత్సవాల సందర్భంగా వేలాది మంది కన్నడ భక్తులు సందర్శిస్తున్నారు.

**ఆలయం దినదినాభివృద్ధి :**

హేమారెడ్డి మల్లమ్మ ఆలయాన్ని దినదినాభివృద్ధి చేస్తున్నారు. దాతల సహకారంతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.అలాగే ఆలయం వద్ద చెట్టను నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. హేమారెడ్డి మల్లమ్మను దర్శించుకునేందుకు మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు.హేమారెడ్డి మల్లమ్మ ఆలయాన్ని,అమె నివాసం ఉన్న పూరిగుడిసెను పలువురు కన్నడ భక్తులు సందర్శిస్తున్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయువుపట్టు ఓటు హక్కే

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ~~ఆయువు పట్టు ఓటు~~ హక్కేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత అన్నారు. ఆదివారం నగరంలోని 48వవార్డు రోజా వీధిలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిపాలనకు పునాది వేసేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. డబ్బుకు, మద్యానికి తమ ఓటును అమ్ముకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జాకీర్, సయ్యద్, షాకీర్, ఫరీదా, అస్మత్‌బీ, షహనాజ్ పాల్గొన్నారు.



# విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టాలి



అవార్డు అందుకుంటున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

లయన్స్ క్లబ్ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ చంద్రప్రకాష్ అన్నారు. ఆదివారం ప్రొద్దుటూరులో 2022-23 సంవత్సరానికి సంబంధించి అవార్డు ప్రధానం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ప్రతినిధిగా డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌కు జిల్లా గవర్నర్ ఏరియా రిప్రజెంటిటేటివ్‌గా ఉత్తమ సేవా అవార్డును జిల్లా గవర్నర్ చంద్రప్రకాష్ అందజేశారు. ఈ సందర్భంగా రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

# జగనన్న కాలనీల్లో ప్లాట్‌లకు నెంబర్లు వేయడం మరిచారు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** జగనన్న కాలనీల్లో లబ్దిదారులు పట్టాలు ఇచ్చి రెండు నెలలు అవుతున్నా ప్లాట్లకు నెంబరు వేయడంలో రెవెనూయ అధికారులు మరచిపోయారని సీపీఎం మండల కార్యదరి నాగన్న, పార్టీ మండల నాయకులు మధుసూదన్, మల్లేష్, మసూంబాష అన్నారు. ఆదివారం నన్నూరు గ్రామంలోని జగనన్న కాలనీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో పట్టాలు ఇచ్చిన అధికారులు అందుకు తగిన సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వెంటనే అధికారులు ప్లాట్‌లకు నెంబర్లు వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలను దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, జగన్నాథం, రామాంజనేయులు, నూర్‌బాష, చిన్నమద్దయ్య పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న దృశ్యం

## తొక్కిసలాటలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టండి

- నంద్యాల జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్,దేవస్థానం ఈవో పెద్దిరాజు
- ఉగాది మహోత్సవాల నిర్వహణపై అధికారుల సమీక్ష



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలోఉగాది మహోత్సవాల సందర్భంగా అధికసంఖ్యలోభక్తులు విచ్చేయడం జరుగుతోందని, తొక్కిసలాటలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలను ఎప్పటికప్పుడు తీసుకుంటుండాలని సంబంధిత విభాగాల సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్,దేవస్థానం ఈవో పెద్దిరాజు ఆదేశించారు. ఉగాది మహోత్సవాలకు చేయబడిన ఆయా ఏర్పాట్లను ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావుతో కలిసి దేవస్థానం,స్థానిక పోలీస్ అధికారులు ఆదివారం వారు సమీక్షించారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపడుతుండాలన్నారు.ముఖ్యంగా సోమవారం 8ననిర్వహించే ప్రభోత్సం,వీరాచార విన్యాసాలు అగ్నిగుండప్రవేశం,9న రథోత్సవ కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో చేసినట్లుగానే ప్రభోత్సవం,రథోత్సవ నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభోత్సవం, రథోత్సవాలను భక్తులందరు సౌకర్యవంతంగా వీక్షించేందుకు వీలుగా ఆయా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.శివదీక్షా శిబిరాల వద్ద జరిగే వీరాచార విన్యాసాలు – అగ్నిగుండ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.ప్రథమ చికిత్స కేంద్రంలో అవసరమైన అన్ని ఔషధాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా అగ్నిమాపక యంత్రాన్ని (ఫైరింజన్) కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఉత్సవాలు ముగిసేంత వరకు కూడా కమాండ్ కంట్రోల్ రూములో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.కమాండ్ కంట్రోల్ రూములోని స్క్రీనులలో ఎప్పటికప్పుడు క్షేత్రపరిధిలోని అన్ని ప్రదేశాలను జాగ్రత్తతో పరిశీలిస్తుండాలన్నారు.ఈ సిబ్బంది ఎప్పటికప్పుడు అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు లేకుండాఉండేందుకు తగు చర్యలు చేపడుతుండాలన్నారు. అనంతరం వారు క్షేత్రంలోని పలు పార్కింగు ప్రదేశాలను,అక్కడ చేపట్ట బడిన ఏర్పాట్లను పరిశీలించారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది కవి సమ్మేళనం

అలరించిన ఉగాది కవితా వసంతోత్సవం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** క్రోధినామ సంవత్సరంలో తెలుగువారి జీవితాల్లో కొత్త వసంతపు చిగుర్లలాంటి ఆశలతో, ఆశయాలతో నూతన శోభ సంతరించుకోవాలని రోటరీక్లబ్ అధ్యక్షులు దండె దస్తగిరి ఆకాంక్షించారు. నంద్యాల పట్టణంలోని రోటరీభవన్ లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది కవితా వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు దండె దస్తగిరి, కార్యదర్శి ప్రసాదరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కవిసమ్మేళనంలో ముఖ్య అతిథులుగా రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు కల్లూరి రామలింగారెడ్డి, కందుకూరు శ్రీరామమూర్తి, చిన్నపురెడ్డిలు హాజరయ్యారు. కార్యక్రమంలో సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా?గెలివి సహదేవుడు, సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, చిన్నయసూరి సాహితీ సమితి అధ్యక్షులు డా?రమణమూర్తి, మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, అవధాని డా. గంగుల నాగరాజు ఉగాది ప్రాశస్త్యాన్ని వివరించారు. కవిసమ్మేళనంలో కవులు ముర్తుజా,డా.కిశోర్‌కుమార్, డా. కళామురళి, నీలకంతమాచారిలతో పాటు తెలుగు భాషా పండితులు డా.నీలం వెంకటేశ్వర్లు,



జి.నరేంద్ర, మాబుబాష, బాలరాజు, శేషఫణి,మధుసూదన్ , మహమ్మద్ రఫి, కొప్పుల ప్రసాద్ , భాషోపాధ్యాయ సంస్థ కార్యదర్శి కన్నయ్య, ప్రిన్సిపాల్ మరియదాస్ తదితరులు పాల్గొని తెలుగు సంస్కృతి, ఉగాది పచ్చడి, వసంతాగమనం, వర్తమాన సమస్యలపై కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డా.విజయభాస్కరరెడ్డి,రొటేరియన్‌లు నాగరాజరావు, కైలాసనాథరెడ్డి, విజయశేఖరరెడ్డి, జయకృష్ణ, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు. పిడిజి రామలింగారెడ్డి, క్లబ్ ప్రతినిధులు, సభ్యులు కవులకు ఉగాది పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే , మాజీ విప్



ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని, రాష్ట్ర జలవనుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి ఆదివారంముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. తాలూకా ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు అమీర్ భాష ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వడం జరిగింది. ఆయన మర్యాదపూర్వకంగా శాసనసభ్యులు గంగుల నాని ,మాజీ విప్ ప్రభాకర్ రెడ్డి, రామతీర్థం పుటాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి,నంద్యాల విజయ డైరీ చైర్మన్ రెడ్డి తాలూకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డిలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. వారిఆహ్వానం మేరకు వారు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వైసిపి మైనార్టీ నాయకులు షేక్ బాబూలాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, వైసిపి నాయకులు ఆజాద్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:**

ప్రజలు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని 137కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ అన్నారు. ఆదివారం నగరంలోని బిర్లాగేట్ ఖానా ఖజనా వద్ద స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారితో మొదలైన సిగ్నచర్ క్యాంపెయిన్‌లో అధికారులు, ప్రజలు పాల్గొని తమ హస్తాక్షరాలతో మేము కూడా ఓటు వేస్తాం అంటూ చాటుకున్నారు. తర్వాత చిన్నారులు చేసిన ఆత్మరక్షణ కళల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఓటు విలువను తెలుసుకోండి అన్నల్లారా, అక్కలారా అంటూ కళాజాత బృందం చేసి నినాదాల పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, ఎలక్షన్ డీటీ ధనుంజయ, ఏఈలు దినేష్, జనార్ధన్, సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య పాల్గొన్నారు.



స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## వైసీపీ కార్యకర్త మృతికి ఎమ్మెల్యే సంతాపం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని చింతలచెరువుకు చెందిన వైసీపీ కార్యకర్త బచ్చు మధుసూదన్ రావు (43)అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబీకులకు తమ ప్రగాడ సంతాపం తెలియజేసారు.మృతుడి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సంతాపం తెలిపిన వారిలో వైసీపీ నాయకులు మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,బచ్చు సుబ్రమాణ్యం,బాబు,హనుమంతరెడ్డి, సుమన్,తదితరులు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

## బాచేపల్లి గ్రామంలో భూమా జగత్ విఖ్యాత్ ఇంటింటి పర్యటన



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం బాచేపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం భూమా జగత్ విక్యాత్ రెడ్డి టిడిపి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చేపట్టే ఆరు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. తెదేపా తోని అభివృద్ధి సంక్షేమ సాధ్యమవుతుందని వైసిపి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లింది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి బంగారు రాము యాదవ్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి బాచేపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ

టిడిపి నాయకుడు తాటికొండ బుగ్గరాముడు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక వైస్సార్ నగర్ 38వ వార్డులో రంజాన్ పండుగని పురస్కరించుకొని ఆదివారం బుడగజంగాల నాయకుడు , సీనియర్ టీడీపీ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు పేద ముస్లిం మహిళలకి రంజాన్ తోఫా మరియు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో ముస్లింలకు రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ తోఫా పంపిణీ చేశారని వైసిపి ప్రభుత్వం వచ్చాక. పేద ముస్లిం మైనార్టీలకు ఎటువంటి పథకాలు అందటం లేదని వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వంరావడం ఖాయమని తెలిపారు. ప్రతి సంవత్సరం రంజాన్‌మాసంలో పేద ముస్లిం మహిళలకు,పేదలకు రంజాన్ తోఫా మరియు చీరెలు పంపిణీ చేస్తున్నానని తెలిపారు.

## టీడీపీలో చేరిన ఆకుమళ్లవాసులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం ఆకుమళ్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు బీసీ ఇందిరమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు. నాసరి బుల్లి ఖాసీం గారి సుంకన్న , గజ్జెల నడిపి రాముడు, కొట్టం చిన్న రాముడు, మల్లికార్జున, రామచంద్రుడు తదితర 25 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి బీసీ ఇందిరమ్మ పార్టీ కండువానుకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుమళ్ల గ్రామ సమస్యలను బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే అయిన వెంటనే తీర్చేందుకు కృషి చేస్తారని హామి ఇచ్చారు. అంతేకాకుండా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయని పార్టీలో చేరిన వారికి ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని వారికి పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని అన్నారు.



పార్టీలో చేరిన కార్యకర్తలతో బీసీ ఇందిరమ్మ

# అహోబిలం చేరుకున్న 46వ పీఠాధిపతి



పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** అహోబిల మఠం46వ పీఠాధిపతి శ్రీ వణ్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆదివారం తమ శిష్యపరివార సమేతంగా అహోబిలం చేరుకున్నారు. పీఠాధిపతికి ఆలయ సంప్రదాయమును అనుసరించి పూర్ణకుంభ స్వాగతం పలికి పంచముద్ర శఠారితోను,స్వామి వారి మాల, గంధం పరివట్టములతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలం, కమ్యూనికేషన్ అధికారి చేతురామన్ మాజీ ఏవో రంగరాజన్, మాలోల అతిథిగృహం నిర్వాహకులు బద్రి నారాయణ అర్చకులు పాల్గొన్నారు.

# జనసైనికులు అధైర్య పడొద్దు ..అండగా ఉంటా..



మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** జనసైనికులను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, అధైర్య పడొద్దని అండగా ఉంటామని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలతో రాఘవేంద్రరెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జనసేన ఇంచార్జీ లక్ష్మన్న, టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేష్, జనసేన నాయకులు రవిచంద్ర, ఏసేపు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలనాగిరెడ్డిని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. జనసైనికులందరూ కంకణం కట్టుకొని రాఘవేంద్రరెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. ప్రజా వ్యతిరేక ఓటును చీలనివ్వకుండా ఉమ్మడి కూటమి అభ్యర్థి సైకిల్ గుర్తుకే ఓటేయాలన్నారు. చంద్రబాబు కష్టాల్లో ఉన్నప్పుడు తోడైన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

### యాదవుల సంక్షేమం, అభివృద్ధి కోసం

# టీడీపీ కృషి చేస్తుంది

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలోని యాదవుల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో నిర్వహించిన కర్నూలు నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ టీడీపీకి మద్దతు ఇచ్చేందుకు యాదవులు ముందుకు రావడం సంతోషించే విషయమన్నారు. కర్నూలులో రాజకీయాల్లో నిస్వార్థంగా సేవ చేస్తోంది తమ టీజీ కుటుంబమే అన్నారు. కర్నూలు అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నామన్నారు. ఒకసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. తాను ఒకసారి మాట ఇస్తే తప్పే వ్యక్తిని కాదన్నారు. కర్నూలులో యాదవ భవన్ నిర్మాణానికి తగిన విధంగా కృషి చేస్తానన్నారు. కర్నూలు నియోజకవర్గంలో ఉన్న 10వేలమంది యాదవులు మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందకు యాదవులు కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవాలన్నారు.రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరమన్నారు. అన్ని విధాల ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితుల్లో టీడీపీ ప్రభుత్వం వస్తేనే మళ్లీ రాష్ట్ర గాడిలో పడుతుందన్నారు. చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు తరలివస్తారని మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు టీడీపీ కట్టుబడి ఉందన్నారు. అనంతరం యాదవ కుల పెద్దలు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే కర్నూలులో టీజీ కుటుంబం రాజకీయాల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. టీజీ వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. టీజీ భరత్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మళ్లీ అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. నిస్వార్థంగా సేవ చేసే వ్యక్తులు రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, జనసేన ఇన్‌చార్జి అర్షద్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్కీటూ గోపినాథ్‌యాదవ్, విజయలక్ష్మి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్నయాదవ్, శ్రీరాములు, జెవి.క్రిష్ణయ్య, డాక్టర్ బాలమద్దయ్య, డాక్టర్ చంద్రశేఖర్, రాజుయాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీజీ భరత్

# వైకాపా ప్రభుత్వానికి ఓటమి తప్పదు

### బీవీ సమక్షంలో టీడీపీలో చేరిన 100 కుటుంబాలు



బీవీ సమక్షంలో టీడీపీ పార్టీలో చేరుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** జరిగే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికిసాగనంపేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామానికి చెందినతటస్థ నాయకులు టీచర్ చిన్న అంపన్న, భాస్కర్, జనార్ధన్, మాదన్న, శేఖర్, పెద్దయ్య, వెంకటేశ్వర్లు,దస్తగిరి, పాండురంగడు వారి అనుచరులు దాదాపు 100 కుటుంబాలు టీడీపీ నాయకులు గుటుపల్లె సయ్యద్ ఇద్రుస్ భాషఖాద్రి, రూపా జగదీష్, నరసింహుడు ఆధ్వర్యంలో బీవీ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ.. ప్రజలను సీఎం జగన్ సంక్షేమం పేరిట మోసం చేశారని, రాష్ట్రంలో గానీ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గానీ ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి మోసపోయామని, తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. జయనాగేశ్వరరెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శిరివెళ్లలో భూమా అఖిలప్రియ ఇంటింటి ప్రచారం

### త్రాగునీటి సమస్యపై స్పందించే వారేరి



ప్రచారం నిర్వహిస్తున్న భూమా అఖిలప్రియ

**శిరివెళ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సిరివెళ్లలో ఆదివారం సాయంత్రం మాజీ మంత్రి ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెదేపా జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ నియోజవర్గం ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రతరమైందన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ ఎమ్మెల్యే తాగునీటి సమస్యపై నోరు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తాగునీటి సమస్య పరిష్కారంపై ఎలా చేయాలని కలెక్టర్తో కానీ ఇతర అధికారులతో కానీ తాగునీటి అధికారులతో కానీ మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయకపోవడం బాధాకరమన్నారు. మూడు నెలల క్రితం సాగు నీటితో సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే కలెక్టర్ దగ్గరికి వెళ్లి ఆయనతో వాగ్వి వాదం చేసి సాగునీరు మేము ఇప్పించడం జరిగింది అన్నారు. నీకు చేతకాక పోయినా మేము చేయగలిగామన్నారు. ప్రతి ఇంటికి తి రుగుతుంటే ప్రజలు సమస్యలు చెప్పడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కుఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని త్రాగునీటికి నీరు వదలాలని కోరుతున్నామన్నారు. నీరు క్రింది ప్రాంతాలకు వెళ్తుంటే వైసిపి నాయకులు చోద్యం చూస్తూ కూర్చున్నారని ఆమె విమర్శించారు. ప్రజలు మీ నిర్లక్ష్యాన్నిప్రశ్నించే రోజులు వస్తున్నాయి అని ఆమె హెచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పే చెప్పే రోజులు వచ్చాయన్నారు. ప్రజలు ట్యాంకులతో నీళ్లు తప్పించుకునే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి అన్నారు. ప్రజలకు భయంకరమైన సినిమా చూపించారన్నారు. రాష్ట్రంలో సినిమా హిట్టు అయిందని,అభివృద్ధి ఫ్లాప్ అయిందని ఆమె ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బోయలకుంట్ల శ్రీకాంత్ రెడ్డి ,యామా గుర్రప్ప,యమా శీను.సూర రామ, బాలచంద్రుడు, పార్థు పాల్గొన్నారు.

# వైసీపీకి కర్నూలు నగర పారా మెడికల్,ల్యాబ్ టెక్నీషియన్ల మద్దతు



మాట్లాడుతున్న ఇంతియాజ్



సమావేశంలో పాల్గొన్న ప్రజలు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు సుమారు 200లమంది ఆదివారం కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ నగరంలోని ల్యాబ్ టెక్నీషియన్ల మద్దతు లభించడం సంతోషంగా ఉందన్నారు. తాను నగరంలో 24గంటలు అందుబాటు లో ఉంటానని, తమ వృత్తి పరమైన సమస్యలు గాని, వ్యక్తిగత సమస్యలు గాని తన దృష్టికి తీసుకవస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తానన్నారు. తమ గెలుపుకు కృషి చేయాలని, వైసీపీని తిరిగి అధికారంలోకి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం జిల్లా నాయకులు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీదేవి జ్యోతి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



మాట్లాడుతున్న డి. కామేశ్వరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ఈ నెల 9వ తేదీ నుంచి నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జ్యోతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లన్నీంటిని పూర్తి చేసినట్లు అసిస్టెంట్ కమీషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీమతి బి. కామేశ్వరమ్మ తెలిపారు. ఆదివారం నాడు నందవరం ఆలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు చౌడేశ్వరీ అమ్మవారి రాయబారాది జ్యోతి, రథ, వసంతోత్సవ కార్యక్రమాలు తిలకించడానికి దేశ నలుమూలల నుండి దాదాపుగా లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి రావచ్చునని వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌళిక వసతులను కల్పిస్తున్నామని అన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు బారికేడ్లను ఏర్పాటు చేయడంతోపాటు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసర ప్రాంగణంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ పరిధిలో 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని వాటితోపాటు మరికొన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే వచ్చిన భక్తులకు అమ్మవారి లడ్డూ ప్రసాదం కొరకు 600కిలోల లడ్డూను సిద్ధంగా ఉంచామన్నారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో సిద్ధం చేసి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా టాయిలెట్లు , త్రాగునీరు వంటి వసతులను ఏర్పాటు చేశామన్నారు. పోలీసుల సహకారంతో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయానికి వచ్చే భక్తులు వడదెబ్బబారిన పడకుండా తగిన జాగ్రత్తలను పాటించాలని ఆమె తెలిపారు.

# ఇరిగెల బ్రదర్స్‌తో బైరెడ్డి మంతనాలు

**త్వరలోనే తెదేపా జనసేన కలిసి ఉమ్మడి ప్రచారం**
**భూమా అఖిలప్రియ ,ఇరిగెల బ్రదర్స్‌తో సయోధ్యకు శ్రీకారం చుట్టిన చింతకుంట వాసు**



బైరెడ్డి తో సమావేశమైన ఇరిగెల బ్రదర్స్ ,వాసు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి తండ్రి సీనియర్ రాజకీయ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదివారం సాయంత్రం ఆళ్లగడ్డ లోని ఇరిగెల స్వగృహంలో జనసేన తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి బ్రదర్స్‌తో సమావేశమయ్యారు. వారితోపాటు కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అలియాస్ చింతకుంట వాసు సమావేశంలో పాల్గొన్నారు. త్వరలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టిడిపి జనసేన కలిసి ఉమ్మడిగా ప్రచారం చేయాలని అంశంపై వారి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.మాజీ మంత్రి ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ, జనసేన తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి బ్రదర్స్‌తో కలిసి త్వరలోనే అంతరంగిక సమావేశం నిర్వహించనున్నారని తెలిసింది. కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట వాసు అలియాస్ శ్రీనివాస్ రెడ్డి వారిరువురిని కలిపి, ఇద్దరు కలిసి ఉమ్మడిగా ప్రచారంలో పాల్గొనాలన్న నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. ఈ సమావేశంలో తాలూకా జనసేన నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి రామచంద్రారెడ్డి, ప్రతాపరెడ్డి ,డాక్టర్ రజనీష్‌రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యం - మాండ్ర

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తపల్లి గ్రామంలో మండల కన్వీనర్ నారపురెడ్డి అధ్యక్షతన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య సమక్ష్యంలో ఇంటింట శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాండ్ర శివానందరెడ్డి పాల్గొని ప్రజలకు తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అనే పేరుతో జగన్‌కు ఓటు వేయడంతో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి, సంక్షేమాలు లేవని అన్నారు. విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలను విపరీతంగా పెంచినట్లు తెలిపారు. ఈ ఇబ్బందుల నుంచి ప్రజలు బయటపడాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను, సూపర్



మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

సిక్స్ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. యువత ఉద్యోగాలు రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన జయసూర్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి గౌడు, శ్రీనాథ్‌రెడ్డి, మోహన్, నాగేశ్వర్‌రావు, బుచ్చిరెడ్డి, శివారెడ్డి, శేఖర్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాలోకి ఇక నుండి వలసలు కొనసాగుతాయ్

**మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**
**మంత్రి బుగ్గన సమక్షంలో టిడిపిని వీడి వైకాపాలో చేరిన 100 కుటుంబాలు**
**డోన్, మేజర్‌న్యూస్ః**

వాతలను చూసుకొని బలం అనుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇక నుండి టిడిపిని వీడి వైకాపాలోకి పెరుగుతున్న వలసలను చూస్తారని, అభివృద్దే మా ద్యేయమని ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బుగ్గన స్వగృహం నందు ప్యాపిలి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన వైకాపా కండువాలను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపాలో చేరిన వారిలో ప్యాపిలి మండలానికి చెందిన చిన్నపుల్లారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటరామిరెడ్డి, మల్లికార్జున, ఉపసర్పంచ్ మధు, నారాయణ స్వామి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కొప్పల గోవిందు, జక్కసానికుంట్ల కృష్ణ, ఓబులేసు, కొప్పల నాయుడు, టి.పరశురామ్, కె.లక్ష్మినారాయణ, కె.గోపాల్, కొండా నరసింహుడు, వై.ఓబులేసు, జమ్మలపాటి రామచంద్రుడు, జె.రానా, మల్లికార్జునరెడ్డి, శరత్‌రెడ్డి, జె.మహేష్, జె.రమేష్, డి.శ్రీనాథ్, జక్కుల బాలరంగడు, కె.మహేంద్ర, జక్కుల మల్లికార్జున, బి.రామూర్తి, కె.వెంకటేష్‌లు మరికొంతమంది మంత్రి బుగ్గన సమక్షంలో వైకాపాలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి రాము, ప్యాపిలి గ్రామపంచాయితీ ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి బుగ్గన సమక్షంలో టిడిపిని వీడి వైకాపాలో చేరిన గుడిపాడు గ్రామస్తులు

# టీడీపీ పథకాలతో ఎంతో ప్రయోజనం

**19వ వార్డు ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి బీవీ**



19వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రకటించిన ప్రతి హామీతో ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ దాన్ని అర్థం చేసుకొని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని స్థానిక 19 వార్డులో అవార్డు ఇంచార్జి శిల్పి భాస్కర్, పరమేష్ ల ఆధ్వర్యంలో ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, రాష్ట్రం ప్రగతి పదంలో నడవాలన్న, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయనను సీఎంగా గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో ప్రతి పేదవారు ఇంటా వెలుగులు నింపుతుందని, ఇచ్చిన హామీ చంద్రబాబు కచ్చితంగా నెరవేరుస్తారని తెలిపారు. వైసీపీ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక వలసలు పోయే పరిస్థితి ఉన్నాయన్నారు. వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో సమాజంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడి నష్టపోయారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్కీ టూ రాంపుల్లయ్య యాదవ్‌కు సన్మానం



**కర్నూలు క్రైం మేజర్‌న్యూస్ :** కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి లక్కీ టూ రాంపుల్లయ్య యాదవ్‌ని రాష్ట్ర కాంగ్రెస్ మహిళదల్ ప్రెసిడెంట్ జయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ సుజాత, మహిళ నాయకురాళ్లుచిన్న పుల్లమ్మ, ఈశ్వరి,తదితరులు ఆదివారం కొత్తపేటలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతో సత్కరించారు.

# ఆత్మ రక్షణ క్రీడలు నేర్చుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ క్రీడలు నేర్చుకోవాలని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి అన్నారు. నగరంలోని బిక్యాంపులో ఉన్న త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీలో ఆదివారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ట్రైనింగ్ పోస్టర్ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాలసాయిబాబా ట్రస్ట్ చైర్మన్ రామారావు, త్రినాథ్ కిక్‌బాక్సింగ్ అకాడమీ డైరక్టర్ త్రినాథ్, వైసీపీ నాయకులు నాగేంద్ర పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

# యుగ యుగాలుగా కొనసాగుతున్న ఉగాది(యుగాది) విశిష్టత

**-ఈనెల 9వ తేదీన యుగాది పర్వదినం**
**మంత్రాలయంమేజరున్యూస్ః**

బ్రహ్మ గత ప్రళయం పూర్తి అయిన తర్వాత తిరిగి బ్రహ్మ సృష్టి ప్రారంభించు సమ యాన్ని బ్రహ్మకల్పం అంటారు. ఇలా ప్రతి కల్పంలోను మొదట వచ్చేది యుగాదిని యుగానికి ఆదిగా, ప్రారంభ సమయంగా 'ఉగాది' అని వ్యవహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పర్వదినం మనకు చైత్రమాసంలో ప్రారంభ మవటం వల్ల ఆరోజు నుంచి తెలుగు సంవత్సర ఆరంభం దినంగా పరిగణించడం ఆనవాయితి. ఈ పర్వదినాన ప్రజ లు ప్రాతఃకాలమున నిద్రలేచి అభ్యయంగణ స్నానం ఆచరించి నూతన వస్త్రములు ధరించి ఇంటి గుమ్మాలకు మంగళప్రదమైన మామిడాకుల తోరణాలు కట్టి ఇళ్ళముందు రంగవళ్ళులు తీర్చిదిద్ది వసంతలక్ష్మిని స్వాగతిస్తూ.. షడ్రుచులతో సమ్మిళితమైన ఉగాది (పచ్చడి) ప్రసాదాన్ని సర్వదేవతలకు నివేదనచేసి తమతమ భావిజీవితాలు మృదుమధురంగా సాగించాలని ఆకాంక్షిస్తూ, ఉగాది పచ్చడిని స్వీకరిస్తూ ఉంటారు. ఈ ఉగాది పచ్చడిని వైద్యపరంగా పరిగణిస్తే ఇది వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందని కూడా చెప్పడం జరుగుతోంది. ఆపచ్చడిలోని షడ్రుచులలోని తీపి, చేదులో మానవ మనుగడలకు ప్రతీకలై నిలుస్తుంటాయి అంటుంటారు. ఇక తెలుగువారి సాంప్రదాయాల్లో మరో ముఖ్యమైన విషయం పంచాంగశ్రవణం. ఉగాది నాడు ప్రజలందరూ కలిసి నిష్ణాతులైన జ్యోతిష్య పండితులను ఆహ్వానించి వారిని సన్మాణించి ఒక పవిత్ర ప్రదేశమందు పంచాంగశ్రవణం చేస్తారు. ఆరోజు అందరూ ఆనూతన సంవత్సరంలోని శుభాశుభాలు తెలుసుకొని దానికి అనుగుణంగా వారి భావి జీవితాన్ని తీర్చిదిద్దుకొనేందుకు అంకురార్పణలు చేస్తారు. ఈ పంచాంగశ్రవణంలోని పంచ అంగాల వల్ల తిథితో సంపదను, వారంతో ఆయుస్సును, నక్షత్రంతో పాపప్రక్షాళన, యోగం వలన వ్యాధి నివృత్తిగావటం, కరణంవల్ల గంగా స్నానం చేసినంత పుణ్యఫలాన్ని అందిస్తుందని పలువురి విశ్వాసం. మరి ఈ ఉగాది సర్వులకు ఆయురారోగ్యాలు, సంపదలు, సుఖమయ జీవితాన్ని అందించాలని ఆశిస్తూ..



సూర్య

సోమవారం | 08 ఏప్రిల్ 2024

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల పట్టణంలోని హరిజనపేటలో నివాసం ఉంటున్న ప్లంబర్ శ్రీనివాసులు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా బాధిత కుటుంబానికి నంద్యాల ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు షేక్ మస్తాన్‌ఖాన్ ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం బాధిత కుటుంబం ఇంటి వద్దకు వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మస్తాన్‌ఖాన్ మాట్లాడుతూ ప్లంబర్ అసోసియేషన్ స్థాపించినప్పటి నుంచి సభ్యులకు ఎటువంటి ప్రమాదాలు జరిగినా కలిసికట్టుగా వారి కుటుంబాలను ఆదుకుంటూ మనోధైర్యాన్ని కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడంలో కృషి చేసిన కమిటి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి కరీముల్లా, కురువయ్య, సభ్యులు మధు, షేక్షావలి, హుస్సేన్‌బాషా, శివ, మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఆలయ ధర్మ పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఎన్నిక



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:**

హిందూ ఆలయ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలులోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు హిందూ ఆలయ ధర్మ పరిరక్షణసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దండు విద్యాసాగర్ పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా కట్టెల రామాంజనేయులు, ఉపాధ్యక్షునిగా ప్రవీణ్, జాయింట్ సెక్రటరీగా పురుషోత్తంను నియమించినట్లు తెలిపారు. తమ సమితి సిద్ధాంతాల నచ్చి పనిచేయడానికి వచ్చిన రాష్ట్ర కమిటీని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన విద్యాసాగర్‌కు ధన్యవాదాలు అని, తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు బాధ్యతయుతంగా పనిచేస్తూ రాష్ట్ర సమితిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింజేస్తామన్నారు. ముఖ్యంగా ఆలయాల్లో భక్తులకు జరుగుతునున దోపిడీని అరికడతామన్నారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే కాలంలో నగర కమిటీ, జిల్లా కమిటీలు, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కిషోర్‌కుమార్‌రెడ్డి, పవన్, హిందూ వార ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ఆదివారం నగరంలోని 46వవార్డు పరిధిలోని రైల్వేస్టేషన్ వద్ద ఉన్న అమీరుద్దీన్ మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లిం పెద్దలుక పండ్లు తినిపించి రోజా ఉపవాస దీక్షను ఆయన విరమింపజేశారు. అనంతరం వారిలో కలిసి టీజీ భరత్ ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్‌రజాక్ పాల్గొన్నారు.



ముస్లింలకు పండ్లు తినిపిస్తున్న టీజీ భరత్

# టీడీపీ హాయంలోనే ముస్లిం మైనార్టీలకు రక్షణ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లిం మైనారిటీలకు రక్షణ ఉండేదని జగన్ ప్రభుత్వంలో ముస్లిం మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే భైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ భైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో పాణ్యంకు చెందిన సుభాన్, జాకీర్, రామ్మోహన్‌నాయుడు, కొండజూటూరు కేశవ్, అక్బర్, మాదార్‌సాల ఆధ్వర్యంలో 100మందికి పైగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి భైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ముస్లిం మహిళలతో పాటు ఏ మహిళ జోలికి వచ్చినా వారికి అన్యాయం చేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయని భైరెడ్డి హెచ్చరించారు. పార్లమెంట్‌కు డాక్టర్ భైరెడ్డి శబరిని గెలిపించి పంపితే పార్లమెంట్ వరకు తీసుకుని వెళ్లవచ్చున్నారు. రాబోవు



భైరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన ముస్లింలు

ఎన్నికలు ఎంతో కీలకమని అప్రమత్తంగా ఉంటూ టీడీపి అభ్యర్థులను గెలిపించుకుని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేద్దామన్నారు. అనంతరం పాణ్యం నుంచి వచ్చిన వారికి టీడీపి కండువాలు కప్పి భైరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం లేకుండా రాణించటం కష్టం



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న దృశ్యం

**– డాక్టర్ శంకర్‌శర్మ**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

ప్రపంచవ్యాప్తంగా డిజిటలైజేషన్, కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో కంప్యూటర్‌పై పరిజ్ఞానం లేకుండా ఏ రంగంలోనూ రాణించడం కష్టమని ప్రముఖ సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. కర్నూలు నగరలలోని భాగ్యనగర్‌లో ఉన్న ఫస్ట్ స్టెప్ ఆధ్వర్యంలో తన సౌజన్యంతో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి కంప్యూటర్ శిక్షణ తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ స్టెప్ కంప్యూటర్స్ అధినేత రాజశేఖర్, మేనేజర్ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ 10వతరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కంప్యూటర్ శిక్షణ పొందాలన్నారు. ఫస్ట్ స్టెప్ కంప్యూటర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో 10వతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం, అందులో తాను భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఫస్ట్ స్టెప్‌కంప్యూటర్స్ అధినేత రాజశేఖర్ మాట్లాడుతూ వైద్యవృత్తిలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ డాక్టర్ శంకర్‌శర్మ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు.

# మీ భవిషత్తు కోసం నన్ను గెలిపించండి : టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

కర్నూలు ప్రజల భవిష్యత్తు కోసం తనను గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని టీజీ భరత్ కార్యాలయంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధఋుఅన కార్యదర్శి లక్కీటూ గోపి ఆధ్వర్యంలో ఆదివారం 3వవార్డు బండిమెట్ట ప్రాంతానికి చెందిన వెంకటేష్ వైసీపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. కర్నూలులో తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ముస్లింలు కులం, మతం చూడకుండా ఈసారి తనకు ఓటు వేయాలని కోరారు. ఈ నాయకుల వల్ల ప్రస్తుతం కర్నూలులో నీటి సమస్య తలెత్తిందన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు నీటి కొరత లేకుండా చూసుకున్నట్లు గుర్తు చేశారు. తాను



టీడీపీలో చేరుతున్న దృశ్యం

అధికారంలోకి రాగానే ఐదేళ్లలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఎంపీ, ఎమ్మెల్యే రెండు మిషన్లలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా

**మహానంది, మేజర్‌న్యూస్ :**

ముస్లింల ప్రత్యేక మాసమైన రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ముస్లీంలకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్షను విడిపించారు. సామూహిక నమాజ్‌లో పాల్గొని అల్లాహ్ అందరికి మంచి చేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీంలు ఉపవాస దీక్షలను ఎంతో పవిత్రంగా నిర్వహిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరిని భగవంతుడు చల్లగా చూడాలని ఆయన కోరుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులు పడకండ్ల నాగేశ్వర్‌రావు ఆహ్వానం మేరకు తన గృహానికి వెళ్లి తేనేటి విందులో పాల్గొన్నారు. తదనంతరం వారితో పార్టీ అంశాలపై చర్చించారు. వీరి వెంట నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, టీడీపీ నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉల్లి మధు, ఆర్‌వెస్ గాజులపల్లె సర్పంచు అస్లాంబాషా, అబ్దుల్ మన్నన్, నరాల చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక నమాజ్‌లో పాల్గొన్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

# రేపటి నుండి సామాజిక ఫించన్ల పంపిణీ

**– సచివాలయ ఉద్యోగుల ద్వారానే ఫించన్ల పంపిణీ**
**– ఫించన్‌దారులు ఫించన్ బుక్కులు తీసుకొనిరాకూడదని సూచన**
**– ప్రభుత్వ ఎలక్ట్రానిక్ పరికరాలను ఇవ్వాలని వాలంటీర్లకు ఆదేశం**

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**
సాధారణ ఎన్నికలు 2024 నేపథ్యంలో మండలంలోని 20 సచివాలయ పరిధిలలో రేపటి నుండి ఫించన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని బండిఆత్మకూరు ఎంపీడీవో విజయరావు తెలిపారు. ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సచివాలయం వద్దనే పించన్‌దారులకు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సంక్షేమ సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు తదితర సిబ్బంది ఫించన్ల పంపిణీలో పాల్గొంటారని అన్నారు. సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు ఇతర ప్రభుత్వ పథకాల పంపిణీ వాలంటీర్లతో చేయించరాదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాలంటీర్లను ఫించన్ల పంపిణీకి దురంగా ఉంచామని తెలిపారు. మండల వ్యాప్తంగా 244 వాలంటీర్ల వద్ద ఉన్న ప్రభుత్వ ట్యాబ్‌లు,మొబైల్ ఫోన్లు, బయోమెట్రిక్ డివైజ్‌లు, డివైజ్‌లు, సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే ఫించన్ల కోసం వచ్చే లబ్దిదారులు ఫించన్ ఐడీ, ఆథార్‌కార్డులతో రావాలని ఎన్నికల కోడ్ దృష్ట్యా ఫించన్ బుక్కులను తీసుకునిరావద్దని ఎంపిడీవో విజ్ఞప్తి


మాట్లాడుతున్న ఎంపీడీవో విజయరావు

చేశారు. సచివాలయ సిబ్బంది అందరూ కలసి ఫించన్ల పంపిణీ చేపట్టాలని విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మంచి చేసే పార్టీనే గుర్తించండి


ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**
ప్రజలకు మంచి చేసే పార్టీని గుర్తించాలని వైయస్సార్‌సీపీ నాయకులు కర్రా గిరిజ హర్షవర్ధన్‌రెడ్డి, జిసిఆర్ సూర్యనారాయణరెడ్డ ఆన్నారు. ఆదివారం కోవెలకుంట్లలో వైఎస్సార్‌సీపీ పార్టీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డికి మద్దతుగా ఆయన కోడలు మేదశ్రీరెడ్డి, కూతురు ప్రణితారెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందాన్నరు. మళ్లీ అన్ని వర్గాల అభివృద్ధి చెందాలంటే వైసీపీ పార్టీని గెలిపించాలన్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా పరిపాలన అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మాయమాటలు చెప్పే పార్టీలను నమ్మవద్దని మంచి చేసే వారినే గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిక్కెపల్లె ప్రసాదరెడ్డి, లాయర్ మధుసూధన్‌రెడ్డి, బీవీ నాగార్జునరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ ఈర్నపాడులో మాజీ భార్య దీక్ష

**–తమపై దాడి చేశారంటూ నంద్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**
**– పెద్దల సమక్షంలో పంచాయతీ చేస్తామనడంతో సద్దుమణిగిన సమస్య**

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**
మండలంలోని ఈర్నపాడు గ్రామంలో తమకు న్యాయం చేయాలంటూ మాజీ భార్య భర్త ఇంటి దగ్గర దీక్షకు కూర్చున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ప్రొద్దుటూరుకు చెందిన వెంకటసుబ్బారెడ్డి కుమార్తెను సులోచనను ఈర్నపాడు గ్రామం చిన్నరామసుబ్బారెడ్డి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డికి 2017లో వివాహం జరిపించారు. వివాహ సమయంలో అందరికి కట్నకానుకలు భారీగానే సమర్పించారు. వీరిద్దరికి దేవాన్స్ అనే కుమారుడు జన్మించాడు. సజావుగా ఉన్న కాపురంలో చిన్న చిన్న గొడవలు ప్రారంభమై విడాకులు తీసుకునేంతవరకు వెళ్ళింది.


విచారిస్తున్న పోలీసులు


మాజీ భర్త ఇంటి ముందర ధర్నాకు కూర్చున మొదటి భార్య కుటుంబ సభ్యులు

ఒకటికి రెండు సార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిపించిన గత సంవత్సరం విడాకులు కావాలంటూ కోర్టుకు వెళ్ళారు. విడాకులు రాకుండానే విడాకులు విచ్చిందని తన భర్త శ్రీకాంత్‌రెడ్డి రెండో పెళ్ళి చేసుకున్నాడనే విషయంతో తమ్ముడు హర్షారెడ్డి తల్లి, కుమారుడుతో ఈర్నపాడు గ్రామంలోని మాజీ భర్త ఇంటి దగ్గర న్యాయం చేయాలంటూ సులోచన దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న బండిఆత్మకూరు పోలీసులు అక్కడికి చేరుకొని సమస్యను సద్దుమణిగేలా ప్రయత్నించారు. పెద్దల సమక్షంలో పంచాయతీ జరిపిస్తామని చెప్పడంతో అక్కడి నుండి తిరిగి వెళుతున్న తమపై శ్రీకాంత్‌రెడ్డి బంధువులు మూకుమ్మడిగా చెప్పులతో దాడి చేయడంతో నంద్యాల రూరల్ పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేశామని తెలిపారు. వివాహ సమయంలో ఇచ్చిన కట్నకానుకలను తమకు తిరిగి ఇచ్చేయాలని కుమారుడు దేవాన్సుకు తగిన న్యాయం చేయాలని సులోచన కుటుంబ సభ్యులు తెలిపారు.

### నంద్యాల లయన్స్ సేవా ప్రగతికి
# చంద్రకిరణ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**
నంద్యాల పట్టణంలోని లయన్స్ ఇంటర్నేషనల్ 316 జెలోని సేవా ప్రగతికి చంద్రకిరణం అవార్డు లభించింది. 2022 – 2023 సంవత్సరంలో గవర్నర్ చంద్రప్రకాశ్ హాయాంలో 316జె లోని కర్నూలు, అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాల్లో సేవలు అందించిన వారికి ప్రొద్దుటూరులో అవార్డులను అందజేశారు. నంద్యాల లయన్స్ సేవా ప్రగతి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అందిస్తున్న అన్నదానానికి అవార్డు లభించింది. ప్రభుత్వ ఆసుపత్రిలో 6 సంవత్సరాల 67 రోజులుగా అన్నదానం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆరు అవార్డులు అందుకుంది. సేవా ప్రగతి ప్రతినిధి పెసల శ్రీకాంత్ మాట్లాడుతూ అవార్డు మాపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ అవార్డును దాతలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవిఆర్ ప్రసాద్, గిరిబాబు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**గడివేముల, మేజర్‌న్యూస్ :**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి పదముతోనే ముందడుగు వేస్తున్నాయని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తనయుడు కాటసాని శివ నరసింహారెడ్డి అన్నారు. గడివేముల మండలం కొరటమద్ది గ్రామంలో ఆదివారం నాడు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తనయుడు కాటసాని శివ నరసింహారెడ్డి ప్రచారం నిర్వహించారు. యువ నాయకుడు శివ నరసింహారెడ్డి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల వద్దకే పాలన అంటూ రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్ సెంటర్లు, ప్రభుత్వ వకార్యాలయం నిరించి ప్రజల సంక్షేమం కోసం వైసీపీ ప్రభ్వుత్వం సేవలను అందిస్తుందన్నారు. ప్రజలు గమనించి మరోసారి వైసీపీ ప్రభుత్వానికే పట్టం కట్టాలని వారు కోరారు. వచ్చేనెల 13వ తేది జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో వైసీపీ పార్టీ పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాలరెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలూ దాదాపు 98% నెరవేర్చాడని మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే ఒక జగనన్నతోనే సాధ్యమని అనానరు. సచివాలయ వ్యవస్థ ద్వారా మండల కేంద్రానికి రాకుండా గ్రామ సమీపంలోని సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కారమ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్ర శేఖర్‌రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు శివరాంరెడ్డి, సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, మూలింటి మన్సూర్ భాష, వైసీపీ నాయకులు శివానందరెడ్డి, కాలునాయక్, రఘు మాధవరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, పెసరవాయి ఎల్లారెడ్డి తదితరులు గ్రామ ప్రజలు, వైసీపీ కార్యకర్తలు , నాయకులు పాల్గొన్నారు.


ఇంటింటా ప్రచారం చేస్తున్న యువనాయకుడు కాటసాని శివనరసింహారెడ్డి

# తాగునీటి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం

**ఆస్పరి, మేజర్ న్యూస్:**
తాగునీటి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని సిఐ హనుమంతప్ప పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిఐ హనుమంతప్ప ప్రారంభించారు. ఆదివారం సిఐ మాట్లాడుతూ, మండల కేంద్రంలోని అన్ని గ్రామాల ప్రజలు అనేక అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి తర చుగా వస్తుంటారని, వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో చలివేంద్రం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నిత్యం ఆటోలతో నీటిని చలివేంద్రానికి తరలించి ప్రజలకు తాగునీటిని అందుబాటులో ఉంచుతున్నట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మండల ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సెక్రటరీ పవన్ కుమార్, కోశాధికారి సుధాకర్, తెలిపారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిఐ

సూర్య
సోమవారం | 08 ఏప్రిల్ 2024

## ఉమామహేశ్వరుల కళ్యాణం



ఉమామహేశ్వరుల కళ్యాణ దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:**
ఎర్రమల్ల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఆదివారంనాడు మాసా శివరాత్రి సందర్భంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉమామహేశ్వరుల కళ్యాణాన్ని నిర్వహించారు.

## నందికోట్కూరు టీడీపీ అభ్యర్థి మార్పు లేదు

**– మాండ్ర శివానందరెడ్డి, మల్లెల రాజశేఖర్ గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి, మల్లెల రాజశేఖర్‌గౌడ్

**నందికోట్కురు, మేజర్‌న్యూస్ :**
నందికోట్కూరు టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్య మార్పులేదని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్‌లు తెలియజేశారు. ఆదివారం నందికోట్కూరు పట్టణ టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సామాజిక మాధ్యమాలలో వస్తున్న అభ్యర్థుల మార్పు అనే వదంతులు నమ్మాల్సిన అవసరం లేదని అవన్నీ అపోహాలు మాత్రమే అన్నారు. ఇవన్నీ ప్రతిపక్ష నాయకులు సృష్టిస్తున్న వదంతులు మాత్రమే తప్ప అందులో ఎటువంటి వాస్తవం లేదన్నారు. నందికోట్కూరు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యకు వస్తున్నా స్పందన చూసి ఓర్వలేక ఇటువంటి వదంతులు ప్రచారం చేస్తున్నారన్నారు. నందికోట్కూరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయడం తథ్యం అని తెలియజేశారు. రాబిన్‌సన్ బృందం పేరిట తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతిపంపు బోరుకు మరమ్మత్తులు

**– సూర్య ఏఫెక్ట్**



బోరుకు మరమ్మత్తులు చేసిన అధికారులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**
స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేతిపంపు బోరు మరమ్మత్తులకు నోచుకోక సంవత్సరాలుగా నిరాపయోగంగా ఉండడంతో అధికారులు స్పందించి మరమ్మత్తులు చేశారు. చేతిపంపు బోరు బాగు చేయరా అనే శీర్షికను ఆదివారం ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. వేసవి కాలంలో బోరును మరమ్మత్తులు చేయడంతో కాలనీ ప్రజలు అధికారులకు, సూర్య దిన పత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మీ ఓటును ఫ్యాన్‌పై బంధించండి

**★ఫోటో, వీడియో గ్రాఫర్లకు బుట్టా వినతి**
**★కెమిస్ట్రీ భవనంలో సమావేశం**

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్**
ఎలాంటి ఫోటోను అయినా మీ కెమెరో ఎలా బందిస్తారో.. అలనే మీ ఓటును కూడా ఫ్యాన్ గుర్తుపై ముందున్న ఎన్నికల్లో బందించండి.. మీ అభివృద్ధికి బాటలు వెయ్యడం జరుగుతుందని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టారేణుక అభయం అందిచారు.. పట్టణంలో కెమిస్ట్రీ భవన్లో ఆదివారం ఎమ్మిగనూరు ఫోటోగ్రాఫర్ అసోషియేషన్ వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫోటోలు తీయించుకోవడం.. వాటిని చూడటం తనకు చాలా ఇష్టం అన్నారు.. మీ భాదలు తనకు ఎలా ఉంటాయో తెలుసు అని ప్రభుత్వం ఏర్పడ్డాక మీకష్టాలు తీర్చడం జరుగుతుందన్నారు. మీ ఆశీర్వాదం అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నకు ఎమ్మిగనూరు నుండి తనను కానుకగా పంపాలని కోరారు.. సంక్షేమం సారథి గా రాష్ట్ర ప్రజలకు మేలు చేకూర్చే ఇలాంటి ముఖ్యమంత్రి మరోమారు అదికారం చేపట్టేలా చెయ్యండి అన్నారు.. కావున ఎమ్మిగనూరు నుండి చెల్లెమ్మగా అన్నకు కానుకగా పంపించండి అన్నారు. అనంతరం అసోసియేషన్ అద్యక్షులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఫోటో, వీడియో గ్రాఫర్లను గుర్తించి ఆత్మీయంగా పలుకరించిన తమ గెలుపుకు ముందుంటాం అన్నారు.





ఈకార్యక్రమంలో రంగా, శేఖర్, రవికుమార్, రవిప్రకాష్, రాఘువేంద్రస్వామి, సూర్యప్రకాష్, సోమశంకర్, రామాంజినేయులు, నాగరాజు, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

**పొనకలదిన్నెలో బుట్టా ప్రతుల్ ప్రచారం**

రానున్న ఎన్నికల్లో అమ్మను గెలిపిస్తే పొనకలదిన్నె అభివృద్ధి పయనం పట్టిస్తాం.. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే మనకు సంక్షేమ, అభివృద్ధి పాలన అందుతుందని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు నందవరం మండలం పొనకల దిన్నెగ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఇంటింటా అవ్వతాలను, అక్కాచెల్లెమ్మలను, యువతను ఆత్మీయంగా పలుకరించుకుంటూ ముందున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మన జగనన్న సిఎంగాను అమ్మ బుట్టారేణుక ఎమ్మెల్యేగాను మీ ఆశీర్వాదంతో మరింత సంక్షేమం అందించేందుకు అందుబాటులో ఉంటారని తెలిపారు . అలాగే కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా బివై రామయ్యను కూడా గెలిపించేందుకు ఫ్యాన్‌గుర్తుపైనే రెండు ఓట్లు వెయ్యాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డిగౌడు, విరుపాక్షిరెడ్డి, సర్పంచ్ నాగరాజు, వెంకటేవ్వరరెడ్డి, రాఘువేంద్రరెడ్డి, మేకల ఈరన్న, బ్రహ్మయ్య ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

**– జగనన్నను మరోసారి గెలిపించుకుందాం**
**– నాగలూటి దర్గాను దర్శించుకున్న దారా సుధీర్**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :**
వైకాపా అభ్యర్థి దారా సుధీర్‌ను గెలిపించి జగనన్నకు కానుక ఇద్దామని జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని మరోసారి జగనన్నను గెలిపించేలా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న సంక్షేమ పథకాలే వైసీపీ ఎమ్మెల్యే దారా సుధీర్‌ను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి అంటూ నాగలూటి గ్రామ సర్పంచ్ తమిదెల ఉషారాణి నాగలూటి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. నందికోట్కూరు అభివృద్ధికి నాగలూటి, పైపాలం అభివృద్ధికి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఏ పాలకులు చేయని అభివృద్ధి సంక్షేమం బైరెడ్డి సిద్ధార్థరెడ్డితోనే సాధ్యమని గ్రామాలలో పేద ప్రజలకు అందించిన సంక్షేమాలే నా గెలుపుకు దోహదపడతాయని దారా సుధీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, తమిదెల సర్వేశ్వరరెడ్డి, సహకార సొసైటీ ఛైర్మెన్ నాగతులసిరెడ్డి, వైయస్ ఎంపీపీ నబిరసూల్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, చిన్న పుల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, శివనాగిరెడ్డి, యాటా ఓబులేసు సి. మల్లిఖార్జునరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రవి, కరీం, తదితర వైసీపీకార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ అభ్యర్థి దారా సుధీర్

## ఎమ్మార్పీఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**
ఆర్‌అండ్‌బి అధికారులు రాజకీయ నాయకులకు తలొగ్గి ఎమ్మార్పిఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం తగదని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వార్డు ప్రెసిడెంట్ బొంది మడుగుల రమేష్ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ, ఈనెల 1వ తేదిన మాదిగల రాజకీయ చైతన్య యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ, ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగిందన్నారు. మూడు రోజుల తరువాత ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కరపత్రాలను విడుదల చేశారంటూ ఆర్‌అండ్‌బి అధికారులు ఎమ్మార్పిఎస్ నాయకులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఏమాత్రం విచారించకుండానే అధికార పార్టీ నాయకులకు తలొగ్గి ఎమ్మార్పిఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం శోచనీయమన్నారు. తమపై లేనిపోని ఆరోపణలతో ఫిర్యాదు చేసిన ఆర్‌అండ్‌బి అధికారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ నాయకులు నన్నూరు మద్దిలేటి, రామాంజనేయులు, చెన్నకేశవులు, పెద్దరాజు, అనీల్, ఆంజనేయులు, రంగన్న, చిన్న మునెప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి పేదల పక్షపాతి జగనన్న : బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

**నందికోట్కూరు, మేజర్‌న్యూస్ :**
సంక్షేమ సారథి, పేదల పక్షపాతి మన ముఖ్యమంత్రి జగనన్న అని బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. ఆదివారం నందికోట్కూరు పట్టణ పరిధిలోని విద్యానగర్, హౌసింగ్‌బోర్డు కాలనీలలో నందికోట్కూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, వైసీపీ ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను బలపరుస్తూ గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమం శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడంటే చేస్తాడని ఐదు సంవత్సరాల పరిపాలనలో నిరూపించారని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా మహిళలను అర్థికంగా అభివృద్ధి పరిచింది జగనన్న ప్రభుత్వమే అని కొనియాడారు. కోవిడ్ ఆపద కాల సమయంలో ప్రత్యేక చర్యలు చేపట్టి అత్యధికంగా క్వారెంటైన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎంతో మంది ప్రాణాలను రక్షించిన ప్రాణ ప్రదాతగా పేరొందారు. అంతే కాకుండా కుల, మత, పార్టీలకు అతీతంగా మేలు చేసిన నాయకుడు జగనన్నను మళ్లీ గెలిపించాలని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్


ప్రచారం చేస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

ఛైర్మెన్ దాసి సుధాకర్‌రెడ్డి, యువ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, రజినికుమార్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి, ఉపేంద్రరెడ్డి, ప్రాతకోట రమేష్, జబ్బార్, ఉస్మాన్‌బేగ్, నంది జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్‌రెడ్డి, మందడి రవీంద్రారెడ్డి, నందికోట్కూరు జేసీయస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


గురువులను సన్మానిస్తున్న పూర్వపు విద్యార్థులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :**
ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుంటే తీపి జ్ఞాపకాలు చిన్న తనంలోనే ఉంటాయి. తాను చదువుకొనే రోజులు చేసే అల్లరి, స్నేహితుల కోసం ఫైటింగులు, ఆడిన ఆటలు మధురమైన క్షణాలు గుర్తు చేసుకుంటూ, గడిపారు. ఆస్పరి మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణంలో 22ఏళ్ల తీపి జ్ఞాపకాలను నేమరేసుకొని ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థి స్కూలు హెడ్మాస్టర్ విజయకుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. 2002-03 విద్యాసంవత్సరం పూర్వపు విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకొని తీపి గుర్తులు జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. వాట్సాప్ వేదికగా గత నెల రోజులుగా మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు.

అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి, వెంకటరాముడు, మాబు, రుద్రప్ప, శ్రీనివాసులు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులైన హుసేని, శ్రీదేవి, ప్రతాప్‌లను పూర్వ విద్యార్థులు సాధారంగా ఆహ్వానించారు. అనంతరం చదువు చెప్పిన గురువులకు పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు బోధన నేర్పిన గురువులను సన్మానించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాఘవేంద్ర, ఉదయ్, కళ్యాణ్, కుమార్,లక్ష్మణ్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# హొళగుందలో విరుపాక్షి గడప గడప ప్రచారం

★ గ్రామంలో విస్తృత పర్యటన

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
హొళగుందలో ఆలూరు నియోజిక వర్గ వైసీపీ అభ్యర్థి బూసినే విరుపాక్షి ఆదివారం విస్తృతంగా పర్యటించి గడప గడపన తిగిరి ప్రచారం చేశారు. గ్రామంలో ఆస్పత్రి ఏరియా,ఎస్సీ కాలని,దిడ్డి కాలని పలు వీధులలో పర్యటించి ప్రజలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని ధీవెన ప్రజల ఆశీస్సులతో ఈ సారీ జగనన్న చెప్పిన ప్రకారంగా 175 స్థానాలు గెలవడం ఖాయమన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తేఅన్ని విధాలుగా అభవృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. టీడీపీ నాయకుడు చంద్రబాబునాయుడు మాటలను నమ్మి మోస పోవద్దన్నారు. కల్లబోల్లి మాటలను చెప్పి ఎన్నికల్లో గెలిచి సీఎం కావాలని అనుకుంటున్నాడని ఆయన మాయ మాటాలకు మోసపోవద్దని ప్రజల్ని కోరారు. జగనన్న చెప్పింది చేస్తాడు చేసేది చెబుతాడని మళ్లీ వైసీపీ ప్రభుత్వానికి పగ్గం కట్టాలని కోరారు. జగన్ మాట తప్పడు మడమ తప్పడని చెప్పారు. జగన్ పాలన ఓ చరిత్ర ఏ ముఖ్యమంత్రి చెయని సంక్షేమ పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి అందించారని అన్నారు. ఆలాంటి ముఖ్యమంత్రిని మనమందరం కోరుకోవాలని చెప్పారు. ఈ కార్యాక్రమంలో వైసీపీ నాయకులు శేషప్ప,సింగల్ విండో ఛైర్మన్ మల్లికార్జున,గడిగే బసవరాజు,రుద్రగౌడ,గిరి, పంపాపతి,ఎంపిటిసి మల్లికార్జున,దోడ్డ బసప్ప పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆలూరు వైసీపీ అభ్యర్థి విరుపాక్షి


ప్రచారం చేస్తున్న అభ్యర్థి విరుపాక్షి

# పేకాటరాయుళ్ళ అరెస్టు కేసు నమోదు



**మిద్తూరు, మేజర్‌న్యూస్ :**
మిద్తూరు మండల పరిధిలోని చెరకుచెర్ల గ్రామంలో మరియు వీపనగండ్ల గ్రామంలో పేకాటరాయుళ్లను గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు వారిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు చెరకుచెర్ల గ్రామంలో 5 మందిని పట్టుకొని వారి దగ్గర నుండి 3 వేల వంద రూపాయలు మరియు వీపనగండ్ల గ్రామంలో 5 మందిని పట్టుకొని వారి వద్ద నుండి 3 వేల 200 రూపాయలను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అసామఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జగన్‌మోహన్ హెచ్చరించారు.

# చంద్రబాబు సీఎం కావడం ఖాయం


ఎల్లార్తిలో కరపత్రాలతో నినాదాలు చేస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
ఈ సారీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని పార్టీ సీనియర్‌నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున ఆన్నారు. మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో పార్టీ కార్యార్తలు కరపత్రాలను పట్టుకుని బాబు షూరీటీ భవిష్యత్తుకు గ్యారెంటి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రిని చెయడమే మా ధ్యేయమన్నారు. ఆలూరు టీడీపీ ఆభ్యర్థి వీరభద్రగౌడ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యాక్రమంలో నాయకులు మహబాష,లక్ష్మికాంత్ కార్యాకర్తలు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు టిడిపిలోనే అభ్యున్నతి : కోట్ల


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః**
క్రైస్తవుల సంక్షేమం కొరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా సూపర్‌సిక్స్ పథకాలలో స్థానం కల్పించారని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయం నందు క్రైస్తవులకు ప్రత్యేకంగా చంద్రబాబునాయుడు రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల పోస్టర్‌ను కోట్ల చేతుల మీదుగా టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్‌నాయకులు పాల్గొన్నారు.

# టిడిపిని గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధం

## మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**డోన్, మేజర్‌న్యూస్ః**
తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. మండల పరిధిలోని దేవరబండ గ్రామంలో కోట్ల సుజాతమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మెరుగైన అభివృద్ధికి నాంది పలుకుదాం

### పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వైకాపా నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**

వైయస్ఆర్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాబోయే రోజులలో జరిగే మెరుగైన అభివృద్ధికి నాంది పలుకుదామని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలోని 1, 2, 10, 11వ వార్డులలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మగుండం ఆలయ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, జడ్పిటిసి సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ, ఎంపిటిసిలు చిట్టెమ్మ, దేవమ్మ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ గట్టు ఆరీఫ్, వైకాపా నాయకులు శ్రీరామ్‌రెడ్డి, బొమ్మన రఘురెడ్డి, వడ్ల ఎల్లయ్య, అనీల్‌రెడ్డి, వార్డు మెంబర్ చాకలి మధు, అనంతరెడ్డి, చక్రపాణిరెడ్డి, మాజీ ఎంపిటిసి సంకిరెడ్డి, టి.రమేష్, వెంకటేశ్వర్లు, నాయకంటి రాజు, సిద్దయ్య, రెహమాన్‌భాష, మేసు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట్లను విమర్శించేస్థాయి నీదికాదు బుగ్గన : టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**

మాజీ కేంద్రమంత్రి, డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు బుగ్గన అని టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామకృష్ణలు అన్నారు. కోట్లపై బుగ్గన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టిఈ.కేశన్నగౌడ్, మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్‌లు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిపై చర్చించడానికి పెద్దాయన కోట్ల అవసరంలేదని, తాము సిద్దంగా ఉన్నామన్నారు. అభివృద్ధి ముసుగులో చేసిన అవినీతిపై కూడా తాము చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. ఓటమి భయంతో బుగ్గన అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని, ఎంతోమంఇకి మంత్రి పదవులు ఇప్పించిన కోట్ల కుటుంబానికి మంత్రి పదవిపై అవగాహన లేదనడం విడ్డూరమన్నారు. పేదలకు పనికి వచ్చే అభివృద్ధి బుగ్గన చేయలేదని, తన బినామీ కాంట్రాక్టర్ల బాగు కోసమే అభివృద్ధి చేశారని ఆరోపించారు. డోన్‌కు గాజులదిన్నె ప్రాజెక్ట్ నుండి మంచినీరు అందించిన ఘనత కోట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు. లద్దగిరికి వెళ్లేందుకు హంద్రీనదిపై రెండు బ్రిడ్జిలు వేయించింది కోట్ల కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కోట్లపై బుగ్గన అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు మంత్రి బుగ్గనను హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో డోన్ నుంచి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి బంపర్ మెజార్టీతో గెలవబోతున్నారని, తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అసలైన అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్, చిట్యాల మద్దయ్యగౌడ్, భూమా నాగన్న, కిరణ్‌యాదవ్, మాధవరం స్వామి, రంగస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు, పెద్దలపై కొండముచ్చు కోతి దాడి



బాలుడి కాళ్ళకు కొరికిన కొండముచ్చుకోతి

### తీవ్రంగా గాయపడిన పిల్లలు, పెద్దలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**

గత వారం రోజులుగా పట్టణంలోని పిల్లలు, పెద్దలపై కొండముచ్చు కోతి దాడులు చేస్తుంది. దాదాపు వారం రోజుల నుండి పట్టణంలో సుమారు 20 మందిపై కొండముచ్చుకోతులు దాడులు చేయడంతో తీవ్రంగా రక్తగాయాలతో ఆసుపత్రులలో చికిత్సలు అందుకుంటున్నారు. అలాగే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులపై కొండముచ్చు కోతి దాడులు దాడి చేస్తే పిల్లల పరిస్థితి ఏమిటో అర్థం కావడంలేదని తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. గడిచిన రెండు రోజులలో శనివారం ఒకర్ని, ఆదివారం ఏకంగా పిల్లలు, పెద్దలు పది మందిపై కొండముచ్చు కోతి దాడిచేయడంతో వారు తీవ్రగాయాలపాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఇకనైనా అటవీశాఖ అధికారులు త్వరగా స్పందించి, కొండముచ్చుకోతులను బంధించి, పిల్లలను, పెద్దలను వాటి భారినుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రూప్-2 మెయిన్స్ — ఎ.పి. ప్రి హిస్టరీ

**1. ఆంధ్ర ఆది మానవుడు ఏ నది పరిసర ప్రాంతాల్లో నివసించాడు?**
ఎ. కృష్ణలోయ  బి. గోదావరి లోయ
సి. తుంగభద్రాలోయ  డి. కృష్ణగోదావరి లోయలు

**2. స్వాతంత్రానికి పూర్వం చరిత్ర పూర్వ యుగపు పురావస్తు ఆవిష్కరణలు చేసిన వారిలో ఎక్కువగా ఎవరున్నారు?**
ఎ. జియాలజిస్టులు  బి. సివిల్ సర్వెంట్లు
సి. మిషనరీలు  డి. పై వారందరూ

**3. ప్రీ హిస్టరీ పీరియడ్‌లో అత్యధిక ఆవిష్కరణలు జరిపిన మొదటి జియో ఆర్కియాలజిస్ట్ ఎవరు?**
ఎ. రాబర్ట్ బ్రూస్ ఫుటే  బి. హెన్రీ ఫూటే
సి. బర్కిట్  డి. కమీ యాడే

**4. దిగువ పాత రాతి యుగానికి చెందిన ప్రధాన పనిముట్లు ఏవి?**
ఎ. చేతి గొడ్డలి  బి. గులకరాళ్ళు పరికరాలు
సి. మాంసాన్ని కోసే సన్నని రాతి పరికరాలు
డి. పైవన్నీ

**5. ప్రాచీన ప్రీ హిస్టరీకి చెందిన ప్రధాన ఆధారం ఏది?**
ఎ.కృష్ణా లోయలో బయల్పడిన మానవుని అస్థిపంజరాలు
బి. త్రవ్వకాలలో బయల్పడిన బూడిద దిబ్బలు
సి. త్రవ్వకాల్లో బయల్పడిన శిలాజాలు
డి. కర్నూలు గుహల్లో ఆది మానవుడు గీసిన రాతి వర్ణ చిత్రాలు

**6. మధ్యరాతి యుగానికి చెందిన ఆదిమానవుడు పరికరాలు ఏవి?**
ఎ. రాతిపెచ్చులు  బి. రాతి బ్లేడులు
సి. గులకరాళ్ళు  డి. రాతిపెచ్చులు, బ్లేడులు

**7. మధ్యరాతి యుగానికి చెందిన ఆనవాళ్ళు ఏవి?**
ఎ. చిన్నరాతి పరికరాలు, మైక్రోలిత్స్
బి. గులకరాళ్ళు
సి. మధ్యస్థ పరిమాణ సాధనాలు
డి. రాతి కొడవళ్ళు

**8. మధ్యరాతి యుగానికి చెందిన పనిముట్లు ఆయుధాలను తయారీకి వాడిన రాయి ఏది?**
ఎ. క్వార్ట్జ  బి. చెర్ట్
సి. జాస్పర్  డి. ఏ మరియు బి

**9. మెగాలితిక్ పిరియడ్ నాటి రాళ్ళు అతి చిన్నవిగా మరియు తేజోవంతంగా ఉండటానికి కారణం ఏమిటి?**
ఎ. ఆదిమానవులులో పెరిగిన వివేకం
బి. అతనికి దొరికిన పరికరాలు
సి. సాంకేతికపరంగా అభివృద్ధి చెందాడు
డి. పైవేవీ కావు

**10. ఈ క్రింది వానిలో నవీన రాతియుగపు ముఖ్య ప్రదేశం ఏది?**
ఎ. బేతంచెర్ల  బి. చేజర్ల
సి. నల్లచెర్ల  డి. నాగార్జునకొండ

**11. అక్షునది తీరాన ఆంధ్రులు నివసించినట్టు మనకు తెలియజేసే ప్రధాన ఆధారం ఏది?**
ఎ. పురాణాలు  బి. శ్రీమద్ రామాయణం
సి. ఉత్తర రామాయణం  డి. బౌద్ధ సారస్వతం

**12. శ్రీరాముడు సీత సమేతంగా లక్ష్మణుడితో సహా దండ కారణ్యంలోని పంచవటి వద్దకు వనవాసానికి వచ్చారు. ఈ పంచవటి గోదావరి నదీ తీరాన శబరి నది ఒడ్డున ఉన్నది. ఇక్కడే భక్తశబరి తన యొక్క పండ్లను శ్రీరాముడికి సమర్పించుకున్నది భక్తి ప్రపత్తులతో. కాగా ఈ విషయం చెప్పిన సాహిత్యం ఏది?**
ఎ. వాల్మీకి రామాయణం
బి. వశిష్ట రామాయణం
సి. గోన బుద్ధారెడ్డి రాసిన రంగనాథ రామాయణం
డి. రామాయణ కల్పవృక్షం

**13. శాతవాహనుల కాలం నాటి పండితులు గుర్తించిన భాషలలో ఇది లేదు.?**
ఎ. ప్రాకృత భాష
బి. మహారాష్ట్ర ప్రాకృత భాష
సి. పైశాచిక ప్రాకృత భాష  డి. అపభ్రంశ భాష

**14. నౌకా యానానికి సంబంధించిన నౌకలు ముద్రించి ఉన్న నాణెములను మొట్టమొదటగా ముదిరించిన శాతవాహన రాజు ఎవరు?**
ఎ. వాశిష్టిపుత్ర ద్వితీయ శాతకర్ణి
బి. యజ్ఞశ్రీ శాతకర్ణి  సి. మొదటి కృష్ణ
డి. ఘటోత్కచుడు

**15. మహాయాన బౌద్ధానికి మొదటి ప్రచారకర్త అయిన ఆచార్య నాగార్జునుడికి నాగార్జున కొండ వద్ద పర్వతంపై పరవత విహారం నిర్మించి ఇచ్చిన శాతవాహన రాజు ఎవరు?**
ఎ. మూడవ పూలమావి
బి. శాతకర్ణి యజ్ఞశ్రీ  సి. రెండవ పూలమావి
డి. రెండవ శాతకర్ణి

**16. మెగా లితిక్ కల్చర్ లేదా బృహత్ శిలాయుగం కాలంనాటి నివాసాల నిర్మాణాలలో సరి కానిది గుర్తించండి?**
ఎ. ఒకే ప్రణాళికతో కూడిన అండాకారపు, వృత్తాకారపు, దీర్ఘచతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
బి. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు
సి. బంకమన్నుతో అలికిన అంతస్తుల ఇండ్లు
డి. కలప స్తంభాల మద్ధతుతో గడ్డితో నేసిన పూరి కప్పులు తో కూడిన ఇండ్లు.

**జవాబులు :**
1)డి, 2)డి, 3)ఎ, 4)డి, 5)బి, 6)డి, 7)ఎ, 8)డి, 9)సి, 10)డి 11)ఎ, 12)ఎ, 13)డి, 14)ఎ, 15)బి 16)సి

APPSC
Group -1 Prelims
General Studies

# INDIAN ECONOMY

**77. భారతదేశంలోని బ్యాంకింగ్ యంత్రాంగానికి సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్)ని పెంచడం వలన క్రెడిట్ సృష్టి పెరుగుతుంది.
2. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్) కొత్త డిపాజిట్ బేస్‌కు మాత్రమే వర్తిస్తుంది. అయితే పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి (ఇంక్రిమెంటల్ క్యాష్ రిజర్వ్ రేషియో) (ఐసిఆర్ఆర్) ప్రత్యేకంగా కొత్త ఋణగ్రహీత ఋణ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది.
3. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎమ్‌సిఎల్ఆర్) గణనలో టేనార్ ప్రీమియం ఒక ముఖ్యమైన భాగం.
4. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎమ్ఎస్ఎఫ్) దీర్ఘ కాలిక పాలసీ రేటుగా ఉపయోగించబడుతుంది, సాధారణంగా బ్యాంక్ రేటు కంటే తక్కువగా ఉంటుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4 2. 3 మాత్రమే
3. 4 మాత్రమే 4. 1,3 మరియు 4

**78. పేదరికానికి వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాట సందర్భంలో ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. ప్రాపంచిక బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) వలె కాకుండా, నీతి ఆయోగ్ అభివృద్ధి చేసిన జాతీయ బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) ఆల్కైర్ ఫోస్టర్ (ఎఫ్) పద్ధతిని ఉపయోగించదు.
2. గ్రామీణ జనాభాతో పోలిస్తే పట్టణ జనాభాలో పేదరికం పెద్దగా క్షీణించింది.
3.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీలో (పిఎమ్‌జికపి) ఆహార ధాన్యాల హక్కుల కవరేజీ ఉంటుంది.
4. బహుమితీయ పేదరిక సూచి (ఎమ్‌పిఐ) ను బహిమితీయ పేదరికం మరియు పేదరికం యొక్క తీవ్రతను జోడించడం ద్వారా గణిస్తారు.

పై ప్రకటన /ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 1 మరియు 4 2. 3 మాత్రమే
3. 1 మరియు 3 4. ఏదీ చెల్లదు.

**79. పట్టణ అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి నిధికి (యుఐడిఎఫ్) సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. జి-సెక్ మార్కెట్ నుండి తీసుకోబడిన రిజర్వు బాండ్ల ద్వారా నిధి స్థాపించబడుతుంది.
2. టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో పట్టణ అవస్థాపన సౌకర్యాలను రూపొందించడానికి ఈ నిధి ప్రత్యేకంగా ప్రైవేటు ఏజెన్సీల ద్వారా పొందబడు తుంది.
3. యుఐడిఎఫ్ కోసం అర్హత కలిగిన కార్యకలాపాలు గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క మిషన్లు మరియు కార్యక్రమాలకు అనుసంధానించబడి ఉంటాయి.
4. ఈ నిధి సమిష్టిగా మున్సిపల్ కో ఆపరేటివ్ బ్యాంకుల క్లస్టర్ ద్వారా నిర్వహించబడుతుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మాత్రమే 2. 1,2 మరియు 4
3. 2,3 మరియు 4 4. 2 మరియు 3

**80. భారతదేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు సంబంధించి, క్రింది ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. స్టార్టప్ అగ్రి-బిజినెస్ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ కింద స్వీకరించబడిన దరఖాస్తుల ఎంపిక ప్రక్రియకు మేనేజ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్) కేంద్రం అధ్యక్షత వహించదు.
2. మార్గదర్శనం, సలహా, సహాయం, స్థితిస్థాపకత మరియు వృద్ధి (మార్గ్) అనేది ఎమర్జింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) (ఏఐ) సెక్టార్‌లో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడానికి ఒక ప్రత్యేకమైన వన్-స్టాప్ ప్లాట్ ఫారమ్.
3. స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ స్టార్టప్‌లకు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ ట్రయల్స్ నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
4. స్టార్టప్‌ల కోసం ఫండ్ ఆఫ్ ఫండ్స్ స్కీమ్ (ఎఫ్ఎఫ్ఎస్) అనేది సెబీలో రిజిస్టర్ చేయబడిన వివిధ ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులకు (ఎఐఎఫ్‌లు) సహకారం అందించడానికి ఉద్దేశించబడింది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 2 2. 2,3 మరియు 4
3. 3 మరియు 4 4. 1 మాత్రమే

**81. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్) లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ధృవీకరణ (ఎ) - జాతీయ ఉత్పత్తి అనేది ఆర్థిక కార్యకలాపాల వల్ల ఉత్పన్నమయ్యే అన్ని వస్తువులు సేవలను కొలుస్తుంది, అయితే జాతీయ ఆదాయం అనేది ఆర్థిక కార్యకలాపాల ఫలితంగా వచ్చే అన్ని ఆదాయాల మొత్తం. ఈ రెండూ పర్యాయపదాలు.

కారణం (ఆర్) -
వస్తువులు మరియు సేవల ఉత్పత్తి అనేది ముడిపదార్థాలతో పాటు మూలధనం మరియు శ్రమ వినియోగం ఫలితంగా ఏర్పడుతుంది మరియు ఇది స్వయంచాలకంగా ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్) (ఎ)ని వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజమే, కాని (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**82. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)కు గల ప్రస్తుతం ఉన్న దృశ్యాలు మరియు సమస్యలకు సంబంధించి క్రింది ప్రకటనలో ఏది /ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. బాలి ఒప్పందంలోని శాంతి నిబంధన, అభివృద్ధి చెందుతున్న దేశాలు పబ్లిక్ స్టాక్ హోల్డింగ్ పథకాల కార్యక్రమాల కోసం 10% సీలింగ్ పరిమితిని మించకూడదని పునరుద్ఘాటిస్తుంది.
2. గ్రీన్ బాక్స్ ఉత్పత్తి నిర్ణయాలతో సంబంధం లేని నిర్మాతలకు నేరుగా చెల్లింపులను ఉపయోగించడాన్ని నిషేధిస్తుంది.
3. తగ్గింపు కట్టుబాట్లు అనేది 'మద్దతు యొక్క మొత్తం కొలత పరంగా వ్యక్తీకరించబడింది. ఇందులో అన్ని ఉత్పత్తి-నిర్దిష్ట మద్దతు మరియు ఉత్పత్తియేతర నిర్దిష్ట మద్దతు ఒకే చిత్రంలో ఉంటుంది.
4. సాధారణంగా కాషాయం పెట్టె (అంబర్ బాక్స్)లో ఉంచే ఏదైనా మద్దతు బ్లూబాక్స్‌లో ఉంచబడదు, ఒకవేళ మద్దతు రైతులకు ఉత్పత్తిని పరిమితం చేయాలని ఆదేశించినప్పటికీ.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మరియు 4 2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే 4. 1 మరియు 2

83. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్)లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి

ధృవీకరణ (ఎ) - బొగ్గును కడగడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది మరియు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. అయినప్పటికీ, భారతదేశంలో కడిగిన బొగ్గు వాడకం ఇప్పటికీ పరిమితం.

కారణం (ఆర్) - బొగ్గు వాషరీల పరిమిత స్థాపనకు విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని పెంచడం ద్వారా బొగ్గును కడగడం వల్ల మెరిట్ ఆర్డర్ షెడ్యూలింగ్ పరంగా ప్లాంట్‌లపై ప్రతికూల ప్రభావం పడుతుందనే భావన కారణంగా చెప్పవచ్చు.

1. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరిస్తుంది.
2. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**84. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్‌డిజిలు) కి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. 10వ లక్ష్యాన్ని సాధించడానికి యువకులకు సమాన వేతనం మరియు మంచి పనిని ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం సంస్కరణ అవసరం.
2. భారతదేశంలో యస్‌డిజిల పర్యవేక్షణను సులభతరం చేయడానికి నీతి ఆయోగ్ నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఎఫ్)ను అభివృద్ధి చేసింది.
3. మిషన్ లైఫ్ స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి రెండింటికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ మరియు పారిశ్రామిక విధానాన్ని ప్రభావితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.
4. 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యము యస్‌డిజి4)లో పొందుపరచిన గ్లోబల్ సిటిజన్‌షిప్ భావన అనేది మెరుగైన లేబర్ మార్కెట్‌లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో దేశాలలో అనువైన పౌరసత్వ హక్కులను సూచించే సూచన పదం.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. అన్నీ 2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే 4. 2 మరియు 4

**85. మానవ అభివృద్ధికి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. తలసరి స్థూల జాతీయ ఆదాయం (జిఎన్ఐ) ఒకే స్థాయిలో ఉన్న రెండు దేశాలు కానీ వివిధ మానవ అభివృద్ధి ఫలితాలతో ముగియడం అభివృద్ధి కంటే వృద్ధి యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది.
2. అసమానతపై దేశం యొక్క స్కోర్ సర్దుబాటు చేయబడిన మానవ అభివృద్ధి సూచిక (ఐహెచ్‌డిఐ) ప్రజలలో అసమానత లేనప్పటికీ దాని మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) వలె ఉండదు.
3. లింగ అభివృద్ధి సూచిక (జిడిఐ)లో, 1 కంటే తక్కువ విలువలు పురుషుల కంటే మహిళలకు అధిక అభివృద్ధిని సూచిస్తాయి.
4. ప్లానెటరీ ప్రెషర్స్ - అడ్జస్ట్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (పిహెచ్‌డిఐ) తరాల మధ్య అసమానత (ఇంటర్ జెనరేషన్ అసమానత) పై దృష్టి సారిస్తుంది, అదే విధంగా అసమానత - సర్దుబాటు చేసిన మానవ అభివృది సూచిక (ఐహెచ్‌డిఐ) తరంలోని వివిధ సమూహాల మధ్య అసమానత పై దృష్టి పెడుతుంది.
5. మానవ అభివృద్ధి నివేదిక 2021-22 ప్రకారం, ఒక కొత్త అనిశ్చిత సంక్లిష్టత ఏర్పడుతోంది, ఇందులో మూడు కొత్త ఆందోళనలు ఉన్నాయి. గ్రహాల మార్పులు, విస్తృతమైన సామాజిక పరివర్తనలు మరియు ధ్రువణ సమాజాలు.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 4 మరియు 5 2. 1,3 మరియు 5
3. 2 మరియు 3 4. 1,2 మరియు 4

**86. ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జోక్యాలకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. డిస్ట్రిక్ట్ హబ్ ద్వారా స్పెషలిస్ట్ సేవలను పొందేందుకు అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్నెస్ సెంటర్లలో టెలిమెడిసిన్ సౌకర్యం అందుబాటులో ఉంది.
2. కుటుంబ వైద్యుల పథకాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో (పిహెచ్‌సి) అనుసంధానించాల్సిన అవసరం లేకుండా ఒక స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి ప్రణాళిక చేయబడింది.
3. కుటుంబానికి సంవత్సరానికి ఆదాయ పరిమితిని రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచడం ద్వారా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పునరుద్ధరించబడినది.
4. ఆరోగ్య ఆసరా పథకం కొన్ని అర్హత షరతులతో ఆపరేషన్ అనంతరం జీవనోపాధి భత్యాన్ని అందించడానికి ఉద్దేశించబడినది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1. మరియు 4 2. 2,3 మరియు 4
3. 3 మరియు 4 4. 1,3 మరియు 4

**87. ఆంధ్రప్రదేశ్‌లో రవాణా మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. కృష్ణానదిపై ముక్త్యాల మరియు మద్దిపాడు మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నదీ ప్రవాహ ప్రాజెక్టు ప్రతిపాదించబడినది.
2. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) నుండి సేకరించిన కార్పస్ ఫండ్‌తో భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభించబడినది.
3. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల పెట్టుబడులు ఓడరేవులు మరియు పారిశ్రామిక కారిడార్ల వంటి వ్యూహాత్మక పెట్టుబడులకు సంబంధించి మాత్రమే అమలు చేయబడతాయి, కానీ సమాజ ఆస్తులకు సంబంధించి కాదు.
4. సేతు బంధన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో రైల్ ఓవర్ బ్రిడ్జ్‌లు అభివృద్ధి చేయబడు తున్నాయి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2 మరియు 3 2. 4 మాత్రమే
3. 1 మరియు 4 4. 2 మాత్రమే

**88. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం 2023-27కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. రాష్ట్ర జిడిపిలో పరిశ్రమల ద్వారా కనీస సహకారం 25% సాధించడానికి
2. 2 వారాల్లో ఎండ్-టు-ఎండ్ ఫెసిలిటేషన్ అందించడానికి
3. సాధనకు సంబంధించిన పది ప్రాధాన్యతలను ఊహించడం
4. పెట్టుబడుల కోసం ప్లగ్ & ప్లే స్టేట్‌గా మారడం పై దృష్టి పెట్టడానికి
5. దరఖాస్తు అందిన తర్వాత 2 వారాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్) (ఎపిఐఐసి) ద్వారా భూమి కేటాయింపును నిర్ధారించడం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2,3 మరియు 5 2. 1, 2, 3 , 5
3. 5 మాత్రమే 4. 3 మరియు 4

**89. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా పాలసీ 2023 కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. రాబోయే ఐదేళ్ళలో 1 ఎమ్‌పిటిఎ (సంవత్సరానికి మిలియన్ టన్నులు) సామర్థ్యం వరకు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లేదా 2.0 ఎమ్‌టిపిఎ సామర్థ్యం వరకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకోవడం లక్ష్యం.
2. న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్ఆర్ఇడిసిఎపి) (కొత్త మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, ఎ.పి. లిమిటెడ్) ఈ పాలసీ కింద నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.
3. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ద్రవ నత్రజని నిల్వ చేయడానికి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి గ్రీన్ హైడ్రోజన్ నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.
4. థర్డ్-పార్టీ / పవర్ ఎక్స్ఛేంజ్ నుండి పునరుత్పాదక శక్తి మరియు/ లేదా బయోమాస్‌ని ఉపయోగించడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ / గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని పాలసీ నిషేధిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 3 2. 1 మరియు 4
3. 1,2 మరియు 3 4. 3 మరియు 4

**90. ఆంధ్రప్రదేశ్ యొక్క సామాజిక - ఆర్థిక స్థితికి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. ఎగుమతి ప్రోత్సాహకాల కోసం ఐకార్ - అరటి జాతీయ పరిశోధన కేంద్రం (ఎన్ఆర్‌సిబి), యొక్క ఉత్తమ రాష్ట్ర అవార్డును ఆంధ్రప్రదేశ్ గెలుచుకుంది.
2. సేవారంగం లోని కొన్ని ఉప రంగాల్లో పదే పదే తక్కువ రాబడుల కారణంగా ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి వృద్ధి రేటు ఇటీవలి కాలంలో క్షీణతను నమోదు చేస్తోంది.
3. 2023-24 ఫైనాన్షియల్ ఇయర్ కోసం ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి శాతం పరంగా రెవిన్యూ లోటు బడ్జెట్ ద్రవ్య లోటు కంటే ఎక్కువగా ఉంది.
4. భూకమతాలను రీసర్వే చేస్తున్నపుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపయోగించే సాంకేతికతను నిరంతరంగా పనిచేసే రిఫరెన్స్ స్టేషన్‌లు సాంకేతికతగా సూచిస్తారు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4 2. 2 మరియు 3
3. 2,3 మరియు 4 4. 2 మాత్రమే

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 61)1 | 62)4 | 63)2 | 64)2 | 65)1 | 66)1 |
| 67)2 | 68)3 | 69)3 | 70)1 | 71)3 | 72)1 |
| 73)1 | 74)1 | 75)1 | 76)3 | 77)2 | 78)2 |
| 79)1 | 80)3 | 81)1 | 82)3 | 83)1 | 84)3 |
| 85)1 | 86)4 | 87)3 | 88)2 | 89)1 | 90)1 |

సూర్య



# వైకాపా శ్రేణులకు ఓటమి భయం పట్టుకుంది

**నియోజకవర్గంలో టిడిపిదే విజయం..కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కోట్ల



సీమ సుధాకర్‌రెడ్డికి టిడిపి కండువ కప్పుతున్న కోట్ల

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** వైయస్ఆర్ పార్టీ శ్రేణులకు ఓటమి భయం పట్టుకుందని, రాష్ట్రంలో ఐదేళ్ళుగా రాక్షస పాలన కొనసాగిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒక్కఛాన్స్ అంటూ అధికారం ఇచ్చిన ప్రజలను, వారి సమస్యలను గాలికి వదిలేసిన ఘనత సిఎం జగన్‌రెడ్డికే దక్కిందని, అటు రాష్ట్రంలో, ఇటు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీదే విజయమని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో ఆదివారం జయహో బీసి కార్యక్రమాన్ని గ్రామ టిడిపి నాయకుల సమక్షంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి కోట్లజయసూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారను. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అదేవిధంగా గార్లదిన్నె గ్రామానికి కోట్ల చేరుకోగానే గార్లదిన్నె సర్పంచ్ సీమ మనోహరమ్మ, కెడిసిసి డైరెక్టర్ సీమ సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మెట్టు రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు కోట్ల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్, సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కోట్ల శ్రీనాథ్‌రెడ్డి, ఎద్దుల ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఈ.రాఘవేంద్ర, ఆర్ఈ.నాగరాజు, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, గడ్డం అంకిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ఖాజాపీరా, గొల్ల రామ్మోహన్‌యాదవ్, కోదండరామయ్యయాదవ్, నడిగడ్డ నాగేంద్ర, టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, గండికోట పెద్దరామాంజీ, లక్ష్మినారాయణ యాదవ్, మెట్టుపల్లి సుదర్శన్, రజనీకాంత్‌రెడ్డి, అలేబాద్ పరమేష్, చంద్రపల్లె ఆచారి, ఏనుగుమర్రి రాము, వెంగళాంపల్లె మాజీ సర్పంచ్ జయశీలమ్మ, కుమార్‌గౌడ్, రమేష్‌యాదవ్, బసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణ, గార్లదిన్నె సుధాకర్, మెట్టు జగదీశ్వర్‌రెడ్డి, సీమ ఏకాంతరెడ్డి, మెట్టు శివశంకర్‌రెడ్డి, ఘణమద్దయ్య, మాధవరం స్వామి, రమేష్‌గౌడ్, సందీప్, కలచట్ల ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ తీర్మానం లేకుండానే ఉపాధి పనులు ప్రారంభం

**తీర్మానం లేకుండా ఉపాధి పనులు చేస్తున్న పట్టించుకోని అధికారులు**
**సర్పంచ్కు తెలియకుండానే ఉపాధి పనులు చేస్తున్న వైనం..**
**జోరుగా ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం**
**ఉపాధి పనులపై జిల్లా ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు..**



ఉపాధి పనుల( ఫైల్‌ఫోటో)

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమరి మండల పరిధిలోని పెద్ద వంగలి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచు, గ్రామ కమిటీ,లా తీర్మానం లేకుండానే ఉపాధి పనులు జోరుగా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నోరు మెదకపోవడంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి హామీ పనులు ప్రారంభం కావాలంటే మొదటగా గ్రామ కమిటీ పనులను గుర్తించి, పనుల ఆమోదం కోసం గ్రామ సచివాలయము సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంది. అయితే ఈ పనులు ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్నారనె విమర్శలు ఉన్నాయి. గ్రామంలో కమిటీ వేసి ఆ కమిటీని పనులను గుర్తించాలి.గుర్తించన అందుకు సంబంధించిన బడ్జెట్ను అంచనా వేసి వాటిని మాత్రమే సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు పంపించాలి.ఆగ్రామంలో ఇలాంటివి ఏమీ జరగకుండా ఏకంగా పనులను మాత్రం ప్రారంభించడం ఏమిటని గ్రామ సర్పంచ్ బంగారు షరీఫ్ ప్రశ్నిస్తున్నాడు.గ్రామ సర్పంచ్‌కు తెలియకుండానే పనులు చేయడం ఎంతవరకు సమంజసమని గ్రామ కమిటీ లో ఉన్న వ్యక్తులు అంటున్నారు. ఈ విషయంపై సంబంధిత ప్రాజెక్ట్ అధికారి సర్పంచు అడగగా సర్పంచ్ గ్రామ క్షేత్రస్థాయి అధికారి గ్రామ కమిటీ తీర్మానం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామంలో పనులు ప్రారంభించిన విషయం తమ దృష్టికి రాలేదని ఏపీవో తెలిపారు. తీర్మానాలు లేకుండా జరిగిన పనుల విషయమై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని గ్రామ సర్పంచ్ బంగారు షరీఫ్ తెలిపారు. గ్రామంలో పనులు జరిగే విషయము తమ దృష్టికి తెలియకుండా ఇలాపనులు చేయడంపై ఆంతర్యంఏమిటిఅని ప్రశ్నించారు.

# ఘనంగా ఉమామహేశ్వరుల కళ్యాణం



**బనగానపల్లెరూరల్,న్యూస్ః** ఎర్రమల్ల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఆదివారంనాడు మాసా శివరాత్రి సందర్భంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉమామహేశ్వరుల కళ్యాణాన్ని నిర్వహించారు.

# ఈ అరాచక పాలన మళ్లీ వద్దు

**శ్రీరామ్ నగర్‌లో తెదేపాలో చేరిన వైకాపా నేతలు, కార్యకర్తలు**
**కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ.భరత్**



సమావేశంలో మాట్లాడుతున్న టీజీ.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఐదేళ్లు అనుభవించింది చాలని.. మళ్లీ ఈ అరాచకమైన పాలన తెచ్చుకోవద్దని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని శ్రీరామ్ నగర్‌లో 23, 24 వార్డులకు చెందిన సునీల్, ప్రవీణ్ వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్ వీరితోపాటు మహిళలకు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ఐదేళ్లలో కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు, నిత్యావసర సరుకులు, గ్యాస్ ధరలు పెరిగిపోయాయే గానీ..తగ్గింది లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తే.. ఈ రకమైన బాదుడు ఉండదని చెప్పారు. చంద్రబాబు నాయుడు వస్తే ధరలు నియంత్రణలో ఉంచుతారని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఒక్క కియా పరిశ్రమ అనంతపురం రూపురేఖలు మార్చేసిందని తెలిపారు. కర్నూలులో మహిళల స్వయం ఉపాధి కోసం ఏదైనా ప్రాజెక్ట్ రూపొందించి తను గెలిచిన తర్వాత తన దగ్గరకు వస్తే తమ సొంత నిధులతో గానీ, ప్రభుత్వ నిధులతో గానీ దాన్ని ప్రారంభించి మహిళలకు ఉపాధి కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఇప్పుడు ఉన్న నాయకులు ఐదేళ్లలో ఎంత సంపాదించాలని ఆలోచించి రాజకీయాల్లోకి వస్తున్నారని.. తాము మాత్రం ఎంత సేవ చేయాలని నిరంతరం ఆలోచిస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని, మెగా డీఎస్సీ అని ఊరించి చివరకు ఎత్తేశారని విమర్శించారు. చివరకు స్థానికేతురుడిని తీసుకువచ్చి తనకు పోటీ నిలబెట్టారని అన్నారు. 40 ఏళ్ల నుంచి ప్రజా సేవ చేస్తున్న తమ కుటుంబాన్ని ఆదరించాలని టి.జి భరత్ కోరారు.

**నా క్యాడర్‌ను టచ్ చేస్తే ఊరుకోను :** తన క్యాడర్‌పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఎంత మాత్రం ఊరుకోనని టీజీ భరత్ హెచ్చరించారు. ఎలాంటి కండీషన్లు లేకుండా సునీల్, ప్రవీణ్ తన దగ్గర చేరారని అన్నారు. కేవలం వార్డు ప్రజల కోసం స్థానిక సమస్యలు తీరిస్తే చాలని తనతో చెప్పారన్నారు. తన క్యాడర్‌పై చేయి వేస్తే.. ఎంతటి వారైనా వదిలిపెట్టని.. కార్యకర్తలకు అండగా తాను ఉంటానని టిజి భరత్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు బషీర్, స్వామిరెడ్డి, అబ్బాస్, జనసేన నాయకులు పవన్, తదితర ముఖ్య నాయకులు, 23, 24 వార్డుల బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న క్షేత్రం..పుష్ప శోభితం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఉగాది మహొత్సవాల సందర్భంగా శ్రీశైల ఆలయాన్ని ప్రతిరోజు వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరిస్తున్నారు.ఉభయ దేవాలయాలు,ప్రధాన ద్వారాలకు, అలయ ధ్వజ స్తంభాలు, శ్రీకృష్ణదేవరాయ గోపురం తదితర ప్రదేశాల్లో మొత్తం 5 రోజుల్లో టన్నులకొద్దీ రంగురంగుల పూలను తెప్పించి అలంకరిస్తున్నారు.ఈ పుష్ప అలంకరణ చూసి కన్నడ భక్తులు పరవశించిపోతున్నారు.



# యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

**వెల్దుర్తి పట్టణ కేంద్రంలో ఎన్.హెచ్ 44 రోడ్డు మీదుగా ట్రాక్టర్‌లలో తరలిస్తున్న ఇసుక**

**వెల్దుర్తి,మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలంలో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది.. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా అధికారుల అండదండలతో రాత్రి, పగలు అనే తేడా లేకుండా యథేచ్ఛగా ఇసుకను ఇసుక దళారులు అధికారుల సహకారంతో తోడేస్తున్నారు. దీనిపై పోలీస్, మండల రెవెన్యూ అధికారులకు , స్థానిక గ్రామ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సత్వరం వినిపిస్తున్నాయి.ఇసుక దళారులు పగటిపూట వాగుల్లో నుండి ఇసుకను కుప్పలు పోసి సాయంత్రం, ఉదయం, రాత్రి వేళల్లో గ్రామాలకు ఇటుకల బట్టీలకు ట్రాక్టర్‌ల ద్వారా తరలిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా మండలంలో కేంద్రానికి అత్యంత సమీపంలో కృష్ణగిరి వైపు ఉన్న వాగుల నుంచి అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**నామమాత్రంగా దాడులు :**అక్రమ ఇసుక రవాణా గురించి పత్రికల్లో వార్తలు వచ్చిన సమయంలో నామమాత్రంగా మైనింగ్ రెవెన్యూశాఖ, పోలీసులు,అధికారులు దాడులు చేసి చేతులు దులుపుకొంటున్నారని,ఈ అక్రమ దందాలో అధికారుల వాటా ఎంతని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్రమ ఇసుక అరికట్టాలని ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. అయిన ఎలాంటి సెలవు రోజుల్లో కాకుండా నిత్యం అక్రమ ఇసుక ట్రాక్టర్‌లకు అదుపు లేకుండా కొనసాగుతుంది. ఫిర్యాదు చేసిన సమయంలో అధికారులు ఒక ట్రాక్టర్ పట్టుకోవడం, మిగతా ట్రాక్టర్లను వదలటం పరిపాటిగా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**గతంలో సీజ్ చేసినా ఆగని వ్యాపారం :** గతంలో పోలీసులు అక్రమ ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని కేసులు పెట్టారు. జరిమానాలు కట్టి మళ్లీ అక్రమ ఇసుక రవా ణాదారులు



అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఒకటి, రెండు కంటే ఎక్కువ సార్లు అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు పోలీసుల కు దొరికితే అట్టి ట్రాక్టర్‌లను సీజ్ చేయాలి. కానీ పోలీసులు పట్టుకోవడం, వదలటం షరా మామూలైంది. గత నెల పదిహేను రోజుల నుంచి కృష్ణగిరి మీదుగా అక్రమ ఇసుక జోరుగా సాగుతుంది. ప్రస్తుతం దగ్గరలో ఉండే వెల్దుర్తి పట్టణానికి ప్లాస్టింగ్ ఇసుక రూ.6500 నుంచి రూ.7500 ప్రజలకు అందించి ప్రజల దగ్గర నుండి అక్రమ ఇసుక రవాణాదారులు ఇసుక అందించి కాసుల దండుకుంటున్నారు. మండలంలో కొన్ని నెలల నుండి యథేచ్ఛగా అక్రమ ఇసుక వ్యాపారం కొనసాగుతున్న పట్టుకొనే నాథుడు కరువైయ్యాడని పలువురు విమర్శిస్తున్నారు.

**అక్రమ ఇసుక అడ్డాగా కృష్ణగిరి :** అక్రమ ఇసుక రవాణాదారులకు కృష్ణగిరి,పుట్లూరు వాగులు కృష్ణగిరి మండలం చుట్టూ వున్నా వాగులు వంకలు అడ్డగా మారుతున్నాయి.మన్నెంగుంట,పుట్లూరు, సిహెచ్.ఎర్రగుడి గ్రామాల నుంచి వచ్చే ఇసుక ట్రాక్టర్‌లు వెల్దుర్తి ఎన్.హెచ్.44 మీదుగా యథేచ్ఛగా మండల పరిధిలోని పలు గ్రామాలకు రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు అక్రమ ఇసుక ట్రాక్టర్లు వెళుతున్నాయి. అంతే కాకుండా వాగుల సమీపంలోని పొలాల్లో కూలీలకు వ్యాపారస్తులు స్థావరాలు ఏర్పాటు చేసి దందా నిర్వహిస్తున్నారని సమాచారం.